కర్నూలు | నంద్యాల
వార్త
18 ఆగస్టు , 2023 శుక్రవారం పేజీలు 4

# ఏపిలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం

**- రెండోసారి కూడా ముఖ్యమంత్రిగా జగన్‌ను ఆదరించండి**

**పెద్దకడబూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:** ఏపిలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పేద ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని రెండోసారి కూడా ప్రజాభిమానంతో జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి కావడం తథ్యమని మంత్రాలయం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి అన్నారు. గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో గురగువారం ఎంఎల్‌ఏ పాల్గొన్నారు. గ్రామానికి వచ్చిన ఎంఎల్‌ఏకు స్థానిక వైసిపి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిఎం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుతున్నాయోనని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ అందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాలుగేళ్ళలో సిఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి కుటుంబం రూ.2 లక్షల నుండి రూ.3 లక్షలవరకు లబ్ది పొందిందన్నారు. సంక్షేమంతో పాటు గ్రామాల్లో అభివృద్ధి కూడా చేపడతామని ఎప్పుడు ఎన్నికలు జరిగినా వైసిపి రెండోసారి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ప్రతిపక్ష మటలు విని ప్రజలు మోసపోవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రాంమోహన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిడిఓ శ్రీనివాసరావు, తహశిల్దార్ వీరేంద్రగౌడ్, ఏఓ వరప్రసాద్, హౌసింగ్ ఏఈ వేణుగోపాల్, సహకార సంఘం అధ్యక్షులు రవీంద్ర, గజేంద్రరెడ్డి, వైస్ ఎంపిపి ముత్తమ్మ, ఎంపిటిసి బడెమ్మ నాయకులు ఎల్లప్ప, చిన్న వీరేష్, హనుమంతురెడ్డి, మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు కలెక్టరు చాంబర్‌లో.. ప్రభుత్వ ఉద్యోగుల "గ్రీవెన్స్ డే"

**నంద్యాల, ఆగష్టు 17, ప్రభాతవార్తః** జిల్లాలోని ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు ఈనెల 18వ తేదిన కలెక్టరు చాంబర్‌లో ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా. మనజీర్ జిలని సమూన్ గురువారం తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు జిఓనం.1233 అదేశాల మేరకు నెలలో ప్రతినెల మూడవ శుక్రవారం ఉద్యోగుల గ్రీవెన్స్ డే నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీచేశారు. ఆ ఉత్తర్వులననుసరించి ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను దరఖాస్తులతో శుక్రవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు తన చాంబర్‌లో సంప్రదించాలని కలెక్టరు తెలిపారు. ప్రతి ఉద్యోగి దరఖాస్తులో ఉద్యోగి యొక్క సిఎఫ్‌ఎంఎస్ ఐడి తప్పనిసరిగా వేయాలని కలెక్టరు సూచించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రభుత్వం గ్రీవెన్స్ డేను నిర్వహిస్తుందని ప్రతి ఉద్యోగి తనకు గల సమస్యలను తనతో చెప్పుకునేందుకు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.



# ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న ధ్యేయం..

- **ఎల్లార్తి గ్రామానికి సంక్షేమ పథకాల ద్వారా రూ.16కోట్ల42లక్షలు లబ్ది**
- **జలజీవన్ ద్వారా ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి ఏర్పాటు**
- **మంత్రి గుమ్మనూరు జయరాం**

**రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. గురువారం ఆలూరు నియోజకవర్గం హొళగుంద మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి మంత్రి గుమ్మనూరు జయరాం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి, వైకాపా యువ నాయకుడు దర్గప్పల ఆద్వర్యంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు మంత్రికి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు.**



**ఆలూరు/హొళగుంద, ఆగస్టు 17, ప్రభాతవార్త** ఈ సందర్భంగా మంత్రి గడప గడప కార్యక్రమంలో పర్యటించి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దృడ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశ పెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్య క్రమం రోజురోజుకు ప్రజాధారణ పొందు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో ఏఏ వర్గాలకు అందుతున్నాయో..అనే అంశంపై మంత్రి ఆరాతీశారు. సిఎం జగన్ అందిస్తున్న నవరత్నాలు తదితర అంశాలు ప్రజాధారణ పొందుతూ ప్రజల్లో ముఖ్యమంత్రి జగన్‌పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి బాటలో పయనిస్తున్నారన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం నాడు-నేడు పథకం కింద ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చి మహార్థశ కల్పించార న్నారు. ఎల్లార్తి గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా దాదాపు రూ.16కోట్ల42లక్షలు అర్హులైన వారికి లబ్దిచేకూరిందన్నారు. గ్రామ సచివా లయం రూ.10లక్షల నిధులతో 60వేల లీటర్ల నీటి పంపు ఏర్పాటు చేయాలని మరియు గ్రామంలో రూ.10లక్షలతో మౌలిక సదుపాయాల కొరకు, డ్రైనేజీ, రోడ్ల కొరకు పనుల కొరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు తాగునీటి కోసం జలజీవన్ మిషన్ ద్వారా రూ.56 లక్షలతో గ్రామంలో ప్రతిఇంటికి.. మంచినీటి కొళాయి ఏర్పాటు చేసి తాగునీటి ఎద్దడి సమస్యను నివారిస్తామన్నారు. గ్రామంలో వెలసిన శ్రీ షేక్షావలి, షాషావలి దర్గాలో మంత్రి జయరాం, ఆలూరు వైకాపా ఇంచార్జ గుమ్మనూరు నారాయణస్వామిలు ప్రత్యేక ఫాతేహాల్ నిర్వహించారు. మంత్రికి ప్రజాసేవకుడు మల్లికార్జున శాలువా కప్పి పూలమాలతో సన్మానించి దర్గాల చిత్రపటాలను మంత్రికి అందచేశారు. అనంతరం మంత్రి జయరాంను గజమాలతో వైకాపా నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దర్గా ఈఓ అబ్దుల్ రహిమాన్, మండల కన్వినర్ షఫీవుల్లా, ఎంపిపి నూర్జహాన్ తనయుడు ఈసా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్ప, వైకాపా నాయకులు వైకుంఠం, రాజశేఖర్‌రెడ్డి, ఎస్‌కె గిరి, లక్ష్మికాంత్, మాజీ జడ్‌పిటిసి రామ్‌భీమ్ నాయుడు, హొళగుంద సర్పంచ్ తనయుడు పంపాపతి, వైస్ ఎంపిపి భర్త హనుమప్ప, దొడ్డబసప్ప, వైస్ ఎంపిపి తనయుడు కెంచప్ప, కో ఆప్షన్‌మెంబర్ సాయిభేష్, అగ్రికల్చర్ బోర్డు అడ్వైజరింగ్ చైర్మన్ మల్లికార్జున, ఇంగళదహాల్ ప్రహ్లాద్‌రెడ్డి, గోనెహాల్ సర్పంచ్ వెంకటరెడ్డి, కోగిలతోట మాజీ సర్పంచ్ వెంకటేష్, నాగప్ప నాయుడు, నెరణికి వైకాపా నాయకులు వీరనాగప్ప, సోము, లింగంపల్లి మౌనేష్, గజ్జహళ్లి సర్పంచ్ తనయుడు గిరిమల్ల, యువ నాయకులు రవిస్వామి, మఠం మహేష్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మనోహర్, విఆర్‌ఓ ప్రహ్లాద్, విద్యుత్ ఏఈ ఓబులమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ గాదిలింగ తదితరులు పాల్గొన్నారు.

## టమోట జ్యూస్ ఫ్యాక్టరీని... పరిశీలించిన జాయింట్ కలెక్టర్

**పత్తికొండ, ఆగస్టు17, ప్రభాతవార్త:** పత్తికొండ మండల పరిధిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుభరోసా సమావేశంలో పత్తికొండ నియోజకవర్గ పరిధిలో టమోట రైతులు ఎక్కువగా పండించడం వల్ల ఈ ప్రాంతంలో టమోట జ్యూస్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు జాయింట్ కలెక్టర్ మౌర్య ఫ్యాక్టరీ కోసం స్థలాలను గురువారం పరిశీలించారు. హోసూరు రోడ్డు పొలిమేర దగ్గర 286 సర్వేనంబర్‌లో ఉన్న స్థలాలను ఆమె పరిశీలించారు. గుత్తిరోడ్డులో 530 సర్వే నంబర్‌లోని స్థలాన్ని, కర్నూలు రోడ్డులోని పెట్రోల్‌బంకు వెనుక భాగంలో ఉన్న 710 సర్వేనంబర్‌లో ఉన్న స్థలాలను టమోట జ్యూస్ ఫ్యాక్టరీ కోసం ఆమె పరిశీలించారు. పరిశీలన నివేదికను కలెక్టర్ అందజేసిన తరువాత కలెక్టర్ ఆమోదం తరువాత ఫ్యాక్టరీ నిర్మాణపనులను మొదలు పెడతామన్నారు. జాయింట్ కలెక్టర్ వెంట పత్తికొండ ఆర్డీవో మోహన్‌దాస్, డిప్యూటీ తహసీల్దార్ విష్ణుప్రసాద్, మండల సర్వేయర్, గ్రామ సర్వేయర్లు బీరప్ప, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భార్యపై అనుమానంతో.. వేట కొడవలితో వీరంగం..!

**- కొడుకుని చంపి.. ఆత్మహత్య చేసుకున్న తండ్రి**





**దేవనకొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త** మండల కేంద్రమైన దేవనకొండలో ఓ తండ్రి కన్న కొడుకుని చంపి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. గ్రామానికి చెందిన రంగులాల్ కుమార్తె అనితను డోన్ మండలం పెద్దపూజర్ల గ్రామానికి చెందిన రాజు(32)అనే వ్యక్తి గత 10ఏళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. కొన్ని సంవత్సరాల పాటు సవ్యంగా సాగిన వీరి వివాహబంధం గత కొన్నేళ్లుగా దూరంగా ఉంటున్నారు. అనిత గత కొన్ని సంవత్సరాల నుండి తల్లి దగ్గర ఉంటూ ఓ ప్రైవేటు పాఠశాలలో టీచర్‌గా పనిచేస్తూ ఇద్దరు కుమారులను పోషిస్తూ ఉంది. మృతిచెందిన రెండో కుమారుడు ఉజ్వల్(3)తనకు పుట్టలేదని అక్కసుతో, భార్యపై ఉన్న అనుమానంతో గురువారం కత్తితో నడివీధిలో భార్య ఇంటి ముందర వేట కొడవలితో వీరంగం సృష్టించాడు. అత్త, భార్యపై దాడి చేయడానికి ప్రయత్నించగా తప్పించుకున్నారు. బాలుడు ఉజ్వలను కొట్టి నోటిలో పురుగుల మందు వేసి అనంతరం పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం గ్రామస్తులు స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్య కేంద్రానికి తరలించే లోపు రాజు మృతిచెందాడు. కొన ఊపిరితో ఉన్న కుమారుడిని కోడుమూరు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యలో మృతిచెం దాడు. అభంశుభం తెలియని కుమారుని మృతితో తల్లి అనిత రోధిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఎస్ఐ భూపాలుడు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు. మృతులను పోస్టుమార్టం నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఈ-స్టాంపింగ్ సేవలు ఇక పై కేడీసీసీ బ్యాంకులలో..



**కర్నూలుకలెక్టరేట్, ఆగస్టు17, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నందు రైతు సోదరులు, ఖాతాదారుల సేవార్థం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకారంతో స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ ద్వారా ఈ-స్టాంపింగ్ సదుపాయం కలుగజేయడానికి గురువారం బ్యాంకు చైర్‌పర్సన్ ఎస్వీ. విజయమనోహరి ఆధ్వర్యంలో బ్యాంకు సీఈవో పి. రామాంజనేయులు ఆప్కాబ్ తరుపున డీజీఎం బాలాజీ మరియు స్టాక్ హోల్డింగ్ కార్పొరేషన్ అధికారులు సాంబశివారెడ్డి, నర్సి రెడ్డి గార్లతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఈ ఒప్పందం నేపథ్యంలో బ్యాంకు నుండి ఈ-స్టాంప్‌ల అమ్మకం జరుగును. ఇటువంటి సౌకర్యం కర్నూలు మరియు నంద్యాల జిల్లాల్లోని అన్ని శాఖల ద్వారా కల్పించబడును. దీని వల్ల ఖాతాదారులు, రైతు సోదరులు దూరప్రాంతాలకు వెళ్లి స్టాంపింగ్ కొనుగోలు చేయాల్సిన అవసరం ఉండదు. అంతేకాకుండా అధిక ఫీజులు కట్టి స్టాంప్‌లు కొనాల్సిన అవసరం ఉండదు. కావునా ఈ సౌకర్యాన్ని అందరు ఉపయోగించుకోవాలని బ్యాంకు చైర్మన్ ఎస్వీ విజయమనోహరి, సీఈవో రామాంజనేయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఎం. విజయ్ కుమార్, బ్యాంకు డిప్యూటీ మేనేజర్లు కె. ఉమా మహేశ్వరరెడ్డి, బి. సునీల్ కుమార్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ బి. రాంమోహన్, కె. కృష్ణ మూర్తి మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

**- మెరుగైన వైద్యసేవలు అందించాలి : జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి**

**నంద్యాల, ఆగష్టు 17, ప్రభాతవార్తః** జిల్లాలో వైద్యసేవలు ప్రజలకు అందించేందుకు అధికారులు, ఆశా వర్కర్లు, వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆశా వర్కర్లు ప్రజలతో మమేకమై ఎలాంటి రోగాలు వచ్చినా వారే బాధ్యత వహించే విధంగా చూడాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. రాగిరి వెంకటరమణ పేర్కొన్నారు. గురువారం నూతనంగా నియమితులైన ఆశా కార్యకర్తలకు శిక్షణాకార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు మాత శిశుసంరక్షనలో మెరుగైన సేవలు అందించాలని శిశు మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వాసుపత్రిలో కాన్పులు జరిగేలా ప్రొత్సహించాలన్నారు. ప్రతి ఆశా కార్యకర్త నిష్చాయ్ కిట్టులు అందుబాటులో ఉంచుకోవాలని, గర్భిణిని గుర్తించి టిడి ఇంజెక్షన్ వేయించాలని సూచించారు. గర్భిణి స్త్రీకి, బాలింతలకు తల్లిపాల గురించి వివరించాలన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపే తల్లిపాలు పట్టించాలన్నారు. మొదటి ఆరునెలలు కేవలం తల్లిపాలు మాత్రమే తాపాలన్నారు. అనంతరం ఆహారంతో పాటు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు ఇవ్వడం రక్తస్రావం తగ్గుతుందని, గర్భాశయ రొమ్ముక్యాన్సర్‌నుంచి రక్షణ పొందవచ్చున్నారు. గ్రామీణ స్థాయిలో వైద్యసేవలు అందించడంలో ఆశా కార్యకర్తలు ముఖ్యపాత్ర పోషించాలని, పరిసరాల పరిశుభ్రతపై ప్రతిఒక్కరికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో శిక్షకులు ప్రతిభ, ఆరోగ్యబోధకురాలు, స్వర్ణగౌరి, హెల్త్‌సూపర్‌వైజర్ సరళ గంగ, డిసిఎం వీరన్న తదితరులు పాల్గొన్నారు.





# శుభ ముహూర్తాలకు.. వేళాయే..!

**భక్తి పరిమళం శ్రావణమాసం.. ఈ మాసంలో ప్రతి ఇల్లు ఒక దేవాలయాన్ని తలపిస్తుంది.. నెల రోజుల పాటు భగవన్నామ స్మరణతో తెలుగు లోగిళ్లు మారుమోగుతాయి.. తెలుగు సంవత్సరంలో ఐదో నెల అయిన శ్రావణంలో చేపట్టే ఎలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుంది.. ఈ నెలలో శుక్రవారం అంటేనే ప్రేమ, దాంపత్యం, అందం, ఐశ్వర్యానికి చిహ్నం.. ఈ వారానికి అధిపతి అయిన శుక్రుడు ఆయా లక్షణాలను ప్రభావితం చేస్తాడు.. పైగా లక్ష్మిదేవికి సైతం శుక్రవారం అత్యంత ప్రీతికరం.. కాబట్టి శుక్రవారం పూజిస్తే అమ్మవారి అనుగ్రహంతో పాటు గ్రహాల అనుకూలతా ఉంటుంది.. శ్రీమహావిష్ణువు జన్మ నక్షత్రం శ్రవణం, శ్రీమహావిష్ణువు, మహాలక్ష్మి ఎంతో అన్యోన్యంగా ఉంటారో ఈ మాసంలో అమ్మవారిని కొలుచుకునే వారి దాంపత్యం అంతే అన్యోన్యంగా సాగుతుందని భక్తుల నమ్మకం.. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం వరలక్ష్మి పూజ చేసుకుంటారు.. అమ్మవారిని వరాలిచ్చే తల్లిగా, కల్పవల్లిగా భావిస్తారు.. కాబట్టి ఆమెను వరలక్ష్మి రూపంలో పూజిస్తారు..**



- **మోగనున్న మంగళవాయిద్యాలు..**
- **శ్రావణమాసం డిస్కౌంట్‌లు ప్రారంభం..**
- **జిల్లాకు శ్రావణశోభ..**
- **ఈ 19వ తేది నుంచి వచ్చే నెల 10వ వరకు శుభకార్యాలు..**

**కోసిగి, ఆగస్టు 17, ప్రభాతవార్త** దాదాపు 70 రోజుల తరువాత మంగళ వాయిద్యాలు మోగనున్నాయి.. శుక్రవారం నుంచి నిజ శ్రావణ మాసం ప్రారంభం అయింది.. దీంతో శుభ కార్యక్రమాలు కూడా జోరందుకున్నాయి.. జూన్ 10వ తేదీత శుభకార్యాల హడావుడి ఆగిపోయింది.. ఆ తరువాత ఆషాఢం ప్రారంభం కావడం, వెంటనే అధిక శ్రావణం రావడంతో శుభకార్యక్రమాలు నిలిచిపోయాయి.. ఈ అధిక శ్రావణంలోనే శుక్రమౌఢం పది రోజులు పాటు రావడం వల్ల ఈ నెల 18వ తేదిఈ సాయంత్రం వరకు మౌఢం ఉంది.. అందువల్ల శుభ కార్యాక్రమాలు 19వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.. వాస్తవంగా 17వ తేదీ నుంచి నిజశ్రావణం ప్రారంభం అయినా మౌఢ్యమి కారణంగా మరో మూడు రోజులు ఆగి వలసి వచ్చింది.. అందుకే ఈ నెల 19వ తేది నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు శుభ కార్యాలు నిర్వహించుకునేందుకు అవకాశం ఏర్పడింది.. ఈ నెలలో గురువారం మంచి రోజు అయిపోయింది.. ఇక ఈ నెల 30వ తేదీలల్లో భారీగా శుభ కార్యక్రమాలు జరుగుతాయి.. ఇప్పటికే ముహూర్తాలు పెట్టించుకున్నవారు ఏర్పాట్లు చేసుకుంటున్నారు..

**19వ తేదీ నుంచి మరింత రద్దీ:** వివాహాలు, శంకుస్థాపనలు, గృహ ప్రవేశాలు భారీగా ఉంటాయని పురోహితులు చెబుతున్నారు.. 19వ తేదీ నుంచి మరింత రద్దీ పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.. దీనికి అనుగుణంగా వ్యాపారస్తులు కూడా ఆశగా ఎదురు చూస్తున్నారు.. ఆషాఢం డిస్కౌంట్‌కు తెరపడింది.. ఇప్పుడు శ్రావణమాసం డిస్కౌంట్‌లతో వ్యాపారాలు ప్రారంభమయ్యాయి..అదే విధంగా వచ్చే నెలలో 1,2,6,7 తేదీలలో ముహూర్తాలు బాగున్నాయని అంటున్నారు.. వచ్చే నెల 10వ తేదీ నుంచి భాద్రపద మాసం ప్రారంభం కానునున్నడంతో శూన్య మాసంగా చెబుతారు.. అందువల్ల శుభ కార్యక్రమాలు ఉండవని అక్టోబరు 16వ తేదీ వరకు ఉండవని అంటున్నారు.. మరలా కొంత కాలం ముహూర్తాలు ఉండవని అక్కడి నుంచి వచ్చే ఏడాది జనవరి 5 వరకు ఉన్నాయని అంటున్నారు..

**25న శ్రావణ శుక్రవారం:** ఈ సారి శ్రావణ శుక్రవారం అధిక శ్రావణ మాసం సందర్భంగా నెల రోజుల ముందుకు వెళ్లింది.. ఈ నెల 25వ తేదీన శ్రావణ శుక్రవారం మహిళలు చేసుకోనున్నారు.. ఇప్పటికే మార్కెట్‌లు కళకళలాడుతున్నాయి.. అయితే ముందు రోజు 24వ తేదీన బలమైన..

2లో

## పొలం విషయంపై వైసిపి కార్యకర్తలపై టిడిపి నాయకులు దాడి



**తుగ్గలి, ఆగస్టు 17, ప్రభాతవార్త** మండల పరిధిలోని.. పైచింతలకొండ గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్తలు ఇంద్రంపల్లి వెంకటేష్, చెన్నయ్య, లక్ష్మీదేవిలపై శభాష్‌పురం, పైచింతలకొండ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు దాడులు చేసినట్లు భాదితులు తెలిపారు. పొలం విషయంపై ఈ దాడులు జరిగినట్లు తెలుస్తుంది. గాయాలకి గురైన వైసిపి కార్యకర్తలు ఇంద్రంపల్లి వెంకటేష్, చెన్నయ్య, లక్ష్మీదేవిలను చికిత్స నిమిత్తం పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స చేయించిన అనంతరం ఇంద్రంపల్లి వెంకటేష్‌ను మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయాలకు గురైన వైసిపి కార్యకర్తలను సచివాలయ మండల కన్వినర్ హనుమంతు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైచింతలకొండ గ్రామానికి ఎమ్మెల్యే శ్రీదేవమ్మ తారురోడ్డు వేయించడంతో జీర్ణించుకోలేని టిడిపి నాయకులు, కార్యకర్తలు కలిసి వైసిపి కార్యకర్తలపై దాడులు చేయడం జరిగిందన్నారు. ప్రశాంతమైన గ్రామాల్లో దాడులు చేసి ప్రజల మద్య చిచ్చుపెట్టడం టిడిపి నాయకులు మానుకొని అభివృద్ధి చేయడంలో పోటీపడాలని ఆయన తెలిపారు.

## ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు

**- ఈఓ ఆధ్వర్యంలో ధ్వజారోహణం, గోపూజ, గణపతిపూజా కార్యక్రమాలను చేపట్టిన అధికారులు**



**కౌతాళం, ఆగస్టు17, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి దేవస్థానంలో గురువారం శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా ఆలయ ఈఓ వాణి చేతుల మీదుగా ధ్వజారోహణ పూజ, గోపజ, గణపతి పూజ, ఆలయ శుద్ధి, స్వస్తి పుణ్య వచనం పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలో ప్రతియేటా శ్రావణ మాసంలో ఆనవాయితీగా వస్తున్నా యని, శ్రావణమాసం ప్రారంభంలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఈఓ తెలిపారు. దేవస్థాన ఆలయ చైర్మన్, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

**- కిక్కిరిసిన ఆలయం**



శ్రావణమాసం మొదటి గురువారం రోజు కావడంతో పెద్ద ఎత్తున చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రాకతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు అన్నదానం, తాగునీరు, స్నానపు గదులు, నీటి షవర్లు, వసతి తదితర సౌకర్యాలను ఆలయ అధికారులు కల్పించారు.

- ఈరన్నస్వామి వారి రాజగోపురం నిర్మాణానికి విరాళం అందజేత

ఈరన్నస్వామి వారి రాజగోపురం నిర్మాణానికి రూ.1,01,121 విరాళంగా అందించారు. అలాగే వనపరత్తికి చెందిన డా. కె. నరేష్‌కుమార్ అండ్ ఫ్యామిలీ రూ.1,00,016 విరాళంగా చెల్లించారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు స్వామివారి దర్శనం, స్వామివారి శేష వస్త్రాలు, లడ్డూ, ప్రసాదాలు అందించి బాండు పేపర్, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్య అర్చకులు శివన్నస్వామి, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



# ఆ పాఠశాల తీరే వేరు - అక్కడ ఏమి జరుగుతోందో..!?

**: పాఠశాల నిర్వహిణపై విద్యాకమిటి చైర్మన్ అసహణము**




**కోవెలకుంట్ల, అగస్టు 17, ప్రభాతవార్త**
ఊర్ధూ అంటే అసలే అంతంత మాత్రమే అలాంటి అక్కడ క్రమశిక్షణ లోపించడముతో అక్కడ ఏమి జరుతుందో ఎవరికి అర్థము కావడములేదని ఏకంగ ఖఅ పాఠశాల విద్యా కమిటి చైర్మన్ సాదిక్ భాషనే అసహణము వ్యక్తం చేస్తున్న తీరు ఇది నంద్యాల జిల్లాలో ఊర్ధూపాఠశాలలు కేవలబము మూడునాల్గు చోట్ల మాత్రమే కొనసాగుతున్నాయి అలాంటి పాఠశాల్లో పని చేస్తున్న ఒకరిద్దరు ఉపాద్యాయులతో పూర్తిగా క్రమిశిక్షణ లోపించి అక్కడ ఏమి జరుగుతుందో అర్థము కావడములేదని కమిటి చైర్మన్ అంటున్నారు. వివరాలోకి వెల్లితే నంద్యాల జిల్లాలోని కోవెలకుంట్ల పట్టణంలో ముస్లీంల కోసం సంఖ తక్కువగా ఉన్నా పాఠశాలను కొనసాగిస్తున్నారు. అయితే అక్కడ విద్యార్థినీలు అదికముగా ఉంటున్నారు. కాని క్రమశిక్షణ పూర్తిగా లోపించిందని కమిటి చైర్మన్ అంటున్నారు.,ఇందులో పని చేస్తున్న ఓ ఉపాద్యాయుడు రాజకీయ నాయకులు తమ వైపు ఉన్నాంటు తమ ఇష్టము వచ్చినట్టు వ్యవహరిస్తునా న్నరని కమిటి చైర్మన్ అంటు న్నారు. ఇటీవల స్వాతంత్ర దినోత్స వము పురస 2రించ్నుఇ పాఠశాల్లో పతాక అవిస్కరణ ముగిసిన పిదప ఇద్దరు విద్యార్థినీలు సినిమాకు వెల్లగా అక్కడ నుండి ఓ విద్యార్థినీ తన ప్రేమికుడితో అదృశ్యము అయినుట్ట సమాచారము ఈ విషయమై అమె తల్లిదండ్రుమై బాలి వెంట వెల్లిన మరో బాలికను మందలించగా అక్కడ పని చేస్తు ఓ ఉపాద్యాముడు అబాలికపై నానా బూతులు అన్నట్లు సమాచారము.అలాగే అ ఉపాద్యాకుడువిషయమై కమిటి చైర్మన్ మాట్లాడితే అయన ఎవరు నాకు అదికార పార్టి ఎంయల్ఎల అండగా ఉందని చెబుతున్నాడని అరోపనలు ఉన్నాయి.అలాగే అయన ఎపుడు వస్తాడో ఏపుడు బయటకు వెల్లుతాడో అర్థము కావడము లేదని అంటున్నారు.,అయనంటే అక్కడ పని చేస్తున్న అందరిక హడలేనంటా.తాను నిత్యము హాజరు వేసే పుస్తకము కూడా అయన వద్దకే పంపాలనే అరోపనలు ఉన్నాయి.ఇందుకు మంచుతునకగా గురువారము 17వ తేది అయిన కూడా అక్కడ పాటశాలల్లో 31-8-2023 అని వ్రాసి ఉంది అక్కడ పాఠశాల్లో క్రమశిక్షణ ఏలా ఉందో దీని బట్టి అర్థము అవుందని కమిటి చైర్మన్ వివరించారు.

# విద్యార్థులతో సంతకాల సేకరణ



**ఆలూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త**
ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు నిధులు కేటాయించి భవన నిర్మాణాలు చేపట్టాలని గురువారం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో దశలవారి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో విద్యార్థులతో సంతకాల సేకరణ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ,మండల అధ్యక్షుడు ఎస్ పోతురాజులు మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ,ఐటిఐ కళాశాలకు స్థలం కేటాయించి భవనాలు నిర్మించాలని కొన్నేళ్లుగా ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో పోరాటాలు చేస్తే స్థలం కేటాయించారు తప్ప నిర్మించడంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలం చెందారన్నారు. వలసల ప్రాంతమైన ఆలూరు నియోజకవర్గంలో పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకుని నిధులు మంజూరు చేయాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అదనంగా బికాం(కంప్యూటర్), బిఎస్సి,బిజడ్సి గ్రూపులు ఏర్పాటు చేసి అధ్యాపకులను నియమించాలన్నారు. ప్రస్తుత తాత్కాలిక ఐటిఐ కళాశాల భవన పైకప్పు మరమత్తులు చేపట్టి కళాశాలకు కేటాయించిన స్థలానికి హద్దులను చూపించాలన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల యొక్క మిగిలి ఉన్న 20శాతం భవన నిర్మాణ పనులను పూర్తి చేసి,పాలిటెక్నిక్ కళాశాలను రెసిడెన్షియల్‌గా మార్చాలన్నారు. ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గిరిమూర్తి,ఉలిరాజు, ధనుంజయ,మండల సహాయ కార్యదర్శి పరమేష్,మండల నాయకులు రమేష్,మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# శుభ ముహూర్తాలకు వేళాయే..!

**(తరువాయి)** ముహూర్తం కావడంతో పూజలకు కొంత ఇబ్బందులు వచ్చే అవకాశం కనిపిస్తోంది.. చాలా మంది పురోహితులకు ముహూర్తం ఉండటం, 24వ తేదీ తెల్లవారు జామునే 3:45 నిమిషాలకు సుము హూర్తం కావడంతో శ్రావణ శుక్రవారం పూజలు ఎలా అనే ఆలోచనలో పడుతున్నారు..

**వ్యాపారులకు ఆశలన్నీ శ్రావణం పైనే:** గతంలో ఎప్పుడు లేని విధంగా జిల్లాలో వ్యాపారాలు స్థంభించి పోయాయి.. శుభకార్యాలు లేకపోవడంతో అన్ని వ్యాపార లావాదేవీలు నిలిచిపోయాయి.. దీంతో నష్టలు చవిచూసిన వ్యాపారులు ఈ నిజ శ్రావణ మాసంపైనే ఆశలు పెట్టుకున్నారు..ముఖ్యంగా ఈ నెలలో పెళ్లిళ్లు, పండుగలు, ముహూర్తాలు ఉండటంతో వ్యాపారాలు జోరు అందుకుంటాయని అంచనా వేస్తున్నారు.. సాధారణంగా పెళ్లిల సీజన్‌లో ప్రత్యేకంగా, పరోక్షంగా అన్ని వ్యాపారాలు పుంజుకుంటాయి. తద్వారా ఆర్థిక లావాదేవీలు జరిగి అందరికి ఉపాధి దొరుకుతుంది.. గత రెండు నెలలుగా ఖాళీగా ఉన్న వారంతా ఇప్పుడు శ్రావణ మాసం రావడంతో హుషారుగా గంతులేస్తున్నారు..

# పత్రికా స్వేచ్ఛను కాపాడాలి

**పెద్దకడబూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:**



ప్రభుత్వానికి.ప్రజలకు మధ్య వారధులుగా పనిచేస్తున్న జర్నలిస్టులపై దాడులను అరికట్టి పత్రికా స్వేచ్ఛను కాపాడాలని ఏపియుడబ్ల్యుజె తాలుకా అధ్యక్షులు పరశురాం,మండల అధ్యక్ష కార్యదర్శులు సోమన్న,రామన్నలు అన్నారు.గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో స్థానిక ప్రెస్‌క్లబ్ న ందు ఏపియుడబ్ల్యుజె 67వ వ్యవస్థాపక దినోత ్సవ వేడుకలు జర్నలిస్టులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా వికలాంగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.విలేకరుల సంక్షేమానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చొరవ తీసుకొని ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు భీమన్న,ఎంసి నారాయణ,మల్లికార్జున,గురుస్వామి,ఎలియాస్,లింగమూర్తి,రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈబిసి కాలనీలో తాగునీటి పైప్‌లైన్‌కు మరమత్తులు

**హొళగుంద, ఆగస్టు 17, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన హొళగుందలోని ఈబిసి కాలనీలో సర్పంచ్ చలవాది రంగమ్మ,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్‌ల ఆదేశాల మేరకు వార్డుమెంబర్లు అద్రుమాన్,సుభాన్‌లు తాగునీటి పైప్‌లైన్‌కు మరమత్తులు చేయించారు. గత కొన్ని రోజుల నుండి విస్తృతంగా నీరు లీక్ కావడంతో పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లి పైప్‌లైన్ మరమత్తులు చేయించినట్లు వార్డుమెంబర్లు తెలిపారు. అలాగే డ్రైనేజీలో పూడిక తీతను తీయించినట్లు తెలిపారు. గత కొద్దిరోజుల నుండి కాలనీవాసులు పడుతున్న నీటి కష్టాలు గుర్తించి పైప్‌లైన్ పనులు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్‌మెన్ గోపాల్ తదితరులున్నారు.

# రాష్ట్రాన్ని..దేశాన్ని..కాపాడండి..

**– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య**

**పత్తికొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త :** రాష్ట్రాన్ని..దేశాన్ని..కాపాడండి..అనే నినాదంతో సిపిఐ ఆద్వర్యంలో చేపట్టే బస్సుయాత్ర ఆగస్టు 17న విశాఖలో ప్రారంభమై సెప్టెంబరు 8వ తేదీన తిరుపతి వరకు కొనసాగుతుందని ఈ బస్సుయాత్రను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామ చంద్రయ్య పిలుపునిచ్చారు. గురువారం స్థానిక చదువుల రామయ్య భవనం నందు బస్సుయాత్ర కరపత్రా లను పి రామచంద్రయ్యతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, సీనియర్ నాయకులు భీమలింగప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,మండల కార్యదర్శి డి రాజాసాహెబ్,మద్దికెర మండల కార్యదర్శి నాగరాజు, నాయకులు హనుమన్న,కారన్న,నెట్టికంటయ్య,అన్వేష్‌లు కలిసి విడుదల చేశారు. ఈ సందర్భ ంగా రామచంద్రయ్య,గిడ్డయ్యలు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలోకి రాకముందు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు,వాగ్దానాలు అమలు చేయకపోగా రైతులు, కార్మికులు,మహిళలు, విద్యార్థులు,యువజన హక్కులను హరించే రీతిలో చట్టాలు చేసిందన్నారు. అలాగే మూడు వినాశక వ్యవ సాయ చట్టాలు చేసి రైతాంగ ఆగ్రహం చవి చూసిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ ఆద్వర్యంలో బస్సుయాత్ర ఆగస్టు 17న విశాఖలో ప్రారంభమై సెప్టెంబరు 2న పత్తికొండకు వస్తుందని పత్తికొండలో జరిగే బహిరంగ సభకు వేలమంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అత్యాచార భాదితురాలి కుటుంబాన్ని పరామర్శ

**తుగ్గలి, ఆగస్టు 17, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో అత్యాచారానికి గురైన భాదిత దళిత మహిళ కుటుంబాన్ని తుగ్గలి తహశీల్దార్ రవి,సోషల్ వెల్ఫేర్ అధికారులు నాగరాజు,సుంకన్న,రమేష్,సచివాలయ మహిళా పోలీస్‌తో పాటు మరింతమంది గురువారం పరామర్శించారు. అత్యాచార ఘటనను అడిగి తెలుసుకున్నారు. అలాగే అత్యాచార ఘటనపై భాదితురాలు ఇచ్చిన సమాచారం మేరకు ఒక నివేదికను తయారు చేసి జిల్లా అధికారులకు పంపడం జరుగుతుందని అధికారులు తెలిపారు. అత్యాచారానికి గురై మనోవేదనతో ఉన్న భాదిత మహిళకు అధైర్య పడొద్దని ధైర్యాన్నిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి,విఆర్‌ఓ కాశీ రంగస్వామి,ఎమ్మార్పీఎస్ నాయకులు,గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు ఎడిటర్ సిహెచ్ ఎం వి కృష్ణారావు మృతి

**ఆళ్లగడ్డ, ఆగష్టు 17, ప్రభాతవార్తః** సీనియర్ జర్నలిస్టు, ఎడిటర్ సిహెచ్‌ఎం వి కృష్ణరావు మరణం పట్ల ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సంతాపం ప్రకటించారు. అభ్యుదయ భావాలు కలిగిన కృష్ణారావు సీనియర్ జర్నలిస్టుగా చేసిన సేవలను సిఎం స్మరించుకున్నారు. పలు రంగాల్లో లోతైన అవగాహనతో ప్రజా ప్రయోజన కోణంలో వారు చేసిన రచనలు, విశ్లేషణలు, కొనసాగించిన టివి చర్చలు అలోచన రేకెత్తించేవిగా వుండేవని సిఎం తెలిపారు. నాలుగు దశాబ్దాలకు పైబడి జర్నలిజం రంగానికి నిజాయితీగా సేవలు అందించిన సీనియర్ జర్నలిస్టు కృష్ణారావు మరణం పత్రికారంగానికి తీరనిలోటన్నారు. ఈసందర్భంగా ఆయన ఆత్మకు శాంతికలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని సిఎం కేసిఆర్ తెలిపారు.

# అగ్నిప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

**పెద్దకడబూరు, ఆగస్టు 17, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చిన్నతుంబళం మజారా గ్రామమైన బాపురం గ్రామానికి చెందిన అగ్ని ప్రమాద బాధితురాలు నాగవేణికి ఎంఎల్‌ఏ తనయుడు ప్రదీప్‌రెడ్డి గురువారం రూ.10,000 ఆర్థిక సహాయం చేశారు.గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి వచ్చిన ప్రదీప్‌రెడ్డి బాధితురాలికి ఆర్థిక సహాయం చేయడం జరిగిందని ప్రదీప్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చిన్న వీరేష్,హనుమంతురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 66వ దినోత్సవ వేడుకలు

**కౌతాళం, ఆగస్టు17, ప్రభాతవార్త ;**



మండలకేంద్రమైన కౌతాళంలో గురువారం ఏపీయూడబ్ల్యూజే యూనియన్ 66వ దినోత్సవ వేడుకలను యూనియన్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ నాయకులు, మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, మహ్మద్, ఉపాధ్యక్షుడు అంజి, నరేష్, ట్రెజరీ ముక్తర్‌బాషా, తాలూకా సహాయ కార్యదర్శి మంజు, శరణ, ఈరన్న, రాజు, వలీ, ముదుకప్ప, శివ, హుసేన్, వీరేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. సమస్యలపై ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

# గ్రామస్థాయిలో బీజేపీ అభివృద్ధికి కృషి

**; బీజేపీ డివిజన్ ఇన్‌చార్జి పురుషోత్తంరెడ్డి**




**కౌతాళం, ఆగస్టు17, ప్రభాతవార్త ;** గ్రామస్థాయిలో బీజేపీ అభివృద్ధికి కృషి చేస్తామని బీజేపీ డివిజన్ ఇన్‌చార్జి పురుషోత్తంరెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం కౌతాళం బీజేపీ మండల కమిటీని బీజేపీ డివిజన్ ఇన్‌చార్జి పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందన్నారు. ఆ పథకాల గురించి ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించి లబ్ధి పొందేలా చర్యలు తీసుకుంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల మద్దతుతో కేంద్రంలోనూ, అలాగే రాష్ట్రంలో కూడా అధికారంలోకి వచ్చేలా ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నిక కాబడిన వారిలో మండలాధ్యక్షులుగా ఈడిగ హనుమంతు, వైస్ ప్రెసిడెంట్‌గా వెంకటరెడ్డి, సెక్రటరీగా రామచంద్ర, జనరల్ సెక్రటరీగా పింజారి నభిసాబ్, మహబూబ్, శ్రీనివాసులు, శ్రీరామ్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అక్కంతోట రామకృష్ణ, మంత్రాలయం నియోజకవర్గ పెద్దకడబూరు, కోసిగి, నాయకులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో తలారి మృతి



**చాగలమర్రి, ఆగస్టు17, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణానికి చెందిన తలారి మహబూబ్ బాషా(34)అనారోగ్యంతో గురువారం మృతి చెందారు.తలారి మృతి పట్ల తహసీల్దార్ సుభద్రమ్మ,డిప్యూటీ తహసీల్దార్ విజయ్‌కుమార్,వీఆర్‌ఏలు సంతాపం తెలిపారు.అలాగే తలారి మృతి పట్ల రాష్ట్ర వైసీపీ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డిలు తలారి నివాసానికి చేరుకుని మృతదేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని వ్యక్తం చేశారు.ప్రభుత్వ సహాయం కింద రూ.25వేలు తలారుల సంఘం తరుపున రూ.12వేలు తహసీల్దార్ సుభద్రమ్మ తలారి కుటుంబ సభ్యులకు అందజేశారు.సంతాపం తెలిపిన వారిలో వైసీపీ నాయకులు గణేష్‌రెడ్డి,వెంకటరమణ,ఖాదర్ బాషా,తలారుల సంఘం అధ్యక్షులు అబ్దుల్లా గఫార్,వీఆర్వోలు శ్రీనివాసులు,శారద,విశ్వనాధ్,తలారులు నరసింహ,వేణు,ఆనంద్ తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఏపియూడబ్ల్యూజే 66వ వార్షికోత్సవం

**– ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు,పండ్లు పంపిణి**




**ఎమ్మిగనూరు , ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఏపియూడబ్ల్యూజే 66వ వార్షికోత్సవాన్ని ఎమ్మిగనూరులో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక సోమప్ప సర్కిల్ నందు ఏపియూడబ్ల్యూజే తాలుకా అధ్యక్షులు బి.శ్రీనివాస నాయుడు అధ్వర్యంలో నిర్వహించిన కార్యాక్రమంలో సీనియర్ పాత్రికేయులు బజారప్ప జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుల సమక్షంలో రోగులకు పాలు, పండ్లును పంపిణి చేశారు. ఈసంసధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నాటి నుండి నేటి వరకు జర్నలిస్టుల హక్కుల సాధనకు పాటుపడిన ఏకైక జర్నలిస్టు సంఘం ఏపియూడబ్ల్యూజే అని తెలియచేశారు. ప్రజలకు, ప్రభుత్వాలకు మధ్య వారదిగా ఉండటంతో పాటు సమాజ నిర్మాణానికి పాటుపడుతున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఏపియూడబ్ల్యూజే పట్టణ అధ్యక్షుడు పరమేష్, జిల్లా సహాయ కర్యాదర్శి నూర్ అహమ్మద్, వర్కింగ్ ప్రెసిడెంట్ వి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లాస్తాయి అడ్వయిజరీ కమిటీ

**కర్నూలు అర్బన్, ఆగష్టు 17, ప్రభాతవార్తః** జిల్లాస్థాయి అడ్వయిజరీ కమిటీ సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.రామగిడ్డయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో అన్‌లైన్‌లో స్కానింగ్ కేంద్రాల 9 రిజిస్ట్రేషన్, 11 రెన్యువల్, 9 మాడిఫికేషన్ కొరకు వచ్చిన దరఖాస్తులను కమిటీ అమోదం కొరకు ప్రవేశపెట్టడం జరిగింది. వీటిని జిల్లాస్థాయి అడ్వయిజర్ కమిటీ సభ్యులు పరిశీలించి తదుపరి డిస్ట్రిక్ లెవల్ మల్టీమెంబర్ అప్రాప్రియేట్ అథారిటి కమిటీ అమోదం కోసం పంపడం జరుగుతుందని తెలిపారు. అడపిల్లల సంరక్షణ కొరకు ప్రజలు ఎన్‌జిఓ సహాయంతో ఇంటర్, డిగ్రీ, నర్సింగ్ కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మాణించారు. ఫాం-ఎఫ్‌ను ప్రతిరోజు పిసి అండ్ పిఎన్‌డిటి అన్‌లైన్ పోర్టల్ నందు అన్ని స్కానింగ్‌సెంటర్స్‌లో తప్పక అప్లోడ్ చేయాలని లేనిచో పిసి అండ్ పిఎన్‌డిటి యాక్టు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రొఫెసర్ గైనకాలజి డా.మాణిక్యరావు,ప్రొఫెసర్ పిడియాట్రిషియన్ డా.విజయానంద్‌బాబు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారని డా.రామగిడ్డయ్యత తెలిపారు.




# కెవిపిఎస్ ఆద్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం

**పత్తికొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త**
పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరిదేవి కళ్యాణ మండపంపై హాలులో గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం కెవిపిఎస్ ఆద్వర్యంలో జరిగింది. గిత్తరి రమేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దళిత ప్రజా సంఘాలైన డిహెచ్‌పిఎస్,ఎమ్మార్పీఎస్,దళిత సమైక్య,డప్పు కళాకారుల సంఘం,చర్మకార వృత్తిదారుల సంఘం,కాటికాపర్ల బేగార్ల సంఘం,ఆల్ ఇండియా లాయర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ నాయకులు మరియు ముఖ్యమైన వ్యక్తులు, మేధావులు పాల్గొని దళితులపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాల మీద గళమెత్తారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎండి ఆనంద్‌బాబు,డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సుభాష్ చంద్ర,ఆల్ ఇండియా లాయర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ నాయకులు కాశీ విశ్వనాథ్,అడ్వకేట్ రవి,సిపిఎం తుగ్గలి మండల కార్యదర్శి శ్రీరాములు,కాటికాపరి బేగార్ల సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణలు మాట్లాడుతూ సమాజంలో మనిషి పుట్టిన మొదలుకొని నేటివరకు దళితులు అంటరాని వారుగా చూడబడుతూ వివక్షతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ప్రకారం మనుషులంతా ఒక్కటే అని చెప్పినా గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో కూడా వివక్షత,దాడులు, దౌర్జన్యాలు, హత్యలు,అత్యాచారాలను పాలకవర్గాలు పెంచి పోషిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా బిజెపి మతోన్మాద శక్తులకు తలొగ్గి మానవతా విలువలను మంటకలుపుతున్న ఈ ప్రభుత్వాన్ని నిలదీసి కడగకపోతే మన ఉనికిని కోల్పోతామని వారు ధ్వజమెత్తారు. దళిత జాతి ఉనికి చాటుకోవడానికి దళిత రక్షణ యాత్రను కొనసాగిస్తున్నామని కావున ఈ దళిత రక్షణ యాత్రను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు సుభాష్‌చంద్ర మాదిగ,జిల్లా నాయకులు రాముడు మాదిగ,పత్తికొండ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ముత్యాల ఈశ్వరయ్య,దళిత సమైక్య నాయకులు శీను,కారప్ప,ఆల్ ఇండియా లాయర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీ విశ్వనాథ్,చర్మకార సంఘం జిల్లా నాయకులు కోలంట నాగరాజు,రామాంజనేయులు,నెట్టికల్లు,వ్యకాస నాయకులు నరసన్న తదితరులున్నారు.

# అనుమతి ఉన్న ఎరువులు,విత్తనాలు మాత్రమే విక్రయించాలి



**దేవనకొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త**
మండలంలోని ఫర్టిలైజర్స్ డీలర్లు ప్రభుత్వ అనుమతి ఉన్న ఎరువులు, పురుగు మందులు మాత్రమే విక్రయించాలని ఏడిఏ మోహన్ విజయ్‌కుమార్, మండల వ్యవసాయాధికారి సిహెచ్ సురేష్‌బాబులు సూచించారు. గురువారం స్థానిక వ్యవసాయ కార్యాలయంలో మండలంలోని ఫర్టిలైజర్స్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పెస్టిసైడ్స్ కొరకు గోడౌడ్ ఇంక్లూసియన్స్ ప్రతిఒక్క డీలర్ చూసుకోవాలని తెలిపారు. ఫర్టిలైజర్ కొరకు ఓ ఫాం మరియు గోడౌన్ ఇంక్లూసియన్స్ ప్రతిఒక్కరు చేసుకోవాలన్నారు. స్టాక్ రిజిస్టర్లు కరెక్టుగా లేకపోతే వారిపై తగిన చర్యలు తీసుకోబడునని తెలిపారు.

# కాంగ్రెస్‌లో చేరిన నగర మాజీ మైనార్టీ అధ్యక్షులు



**కర్నూలు న్యూసిటీ, ఆగష్టు 17, ప్రభాతవార్తః** నగర మాజీ మైనార్టీ అధ్యక్షులు షెక్ మాలిక్ బాషా తన అనుచరులతో సయెద్, నవీద్, మీయా బాషా, అన్వర్ బాషా, ముఖ్యమైన మైనార్టీ నాయకులతో కలిసి విజయవాడలోని రాష్ట్ర కాంగ్రెస్ కార్యాలయంలో పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తధ్యమని పేర్కొన్నారు.

# అధైర్య పడొద్దు..అండగా ఉంటా..



**– అత్యాచారానికి గురైన దళిత మహిళ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మార్పీఎస్ నాయకులు**
**– భాదితురాలి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్**

**తుగ్గలి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎద్దులదొడ్డి గ్రామంలో సామూహిక అత్యాచారానికి గురైన దళిత మహిళ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కోకన్వీనర్ రాంకొండ వెంకటేశ్వర్లు మాదిగ,జిల్లా కన్వీనర్ పులికొండ మాదిగలు డిమాండ్ చేశారు. గురువారం ఎద్దులదొడ్డి గ్రామంలో పర్యటించి భాదితురాలి కుటుంబాన్ని పరామర్శించారు. అధైర్య పడొద్దని..ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు ఉసురుపాటి బ్రహ్మయ్య ఆద్వర్యంలో అండగా ఉంటామని భరోసాని ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాచారానికి గురైన భాదితురాలి కుటుంబానికి ప్రభుత్వం రూ.20లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,ప్రభుత్వ ఉద్యోగం,ఇల్లు కట్టించి ఇవ్వాలని,అలాగే భాదిత మహిళ కుటుంబానికి ఐదెకరాల పొలం,పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం మంచి విద్యను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రోజురోజుకు దళిత, గిరిజన మహిళలపై అత్యాచారాలు,హత్యలు పెరిగిపోతున్నాయన్నారు. దళిత గిరిజన మహిళలపై అత్యాచారాలు,హత్యలు పునరావృతం కాకుండ ఉండాలంటే అత్యాచారాలు,హత్యలకు పాల్పడుతున్న కామాందులకు కఠిన శిక్షలు పడేలా ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించాలన్నారు. లేనిచో శాశ్వతంగా జైలులో ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆద్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు రంగస్వామి మాదిగ,నరసింహులు మాదిగ,సీనియర్ నాయకులు జగన్నాథ్ మాదిగ,తుగ్గలి మండల కన్వీనర్ భీమన్న మాదిగ,తిక్కన్న మాదిగ,నంద్యాల జిల్లా కన్వినర్లు రాజు మాదిగ,పత్తికొండ మండల అధ్యక్షుడు సుధాకర్ మాదిగలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మెడిసిన్‌లో మెరిసిన ఆణిముత్యం

## - నీట్‌లో ఆల్ ఇండియా ర్యాంకు 86,576



**చాగలమర్రి, ఆగస్టు17, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని చిన్నమకానం వీధికి చెందిన విద్యార్థి శ్రీధర్ నీట్‌లో ఆల్ ఇండియా లెవల్‌లో 86,576 ర్యాంకు,రాష్ట్రస్థాయిలో 3,476ర్యాంకు సాధించి కర్నూలు మెడికల్ కళాశాలలో సీటు సాధించాడు.మెడికల్ స్టోర్‌లో సాధారణ ఉద్యోగిగా పనిచేస్తు జీవనం సాగిస్తున్న శివుడు,శారద దంపతుల ఏకైక కుమారుడు శ్రీధర్ అత్యుత్తమ ర్యాంకు సాధించి వైద్యవిద్యాకై కర్నూలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.చాగలమర్రి పట్టణంలోని సెయింట్ ఆన్స్‌లో 2019లో పదవ తరగతిలో 9.7పాయింట్లు సాధించి హైదరాబాద్ నారాయణ కళాశాలలో ఇంటర్ బైపీసీలో 968 మార్కులు సాధించాడు.అదే సంవత్సరంలో తొలి ప్రయత్నంలో నీట్‌లో మంచి ర్యాంకు సాధించలేకపోవడం వల్ల సీటు సాధించాలనే పట్టుదలతో ఏడాదిపాటు లాంగ్‌టర్మ్ కోచింగ్ తీసుకుని ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకు సాధించి మెడికల్ సీటు సాధించాడు.ఎంఎస్ పూర్తిచేసి చాగలమర్రి ప్రజలకు వైద్యసేవలు అందిస్తానని విద్యార్థి శ్రీధర్ పేర్కొన్నారు.ఉన్నత విద్యను పూర్తిచేసిన అనంతరం చాగలమర్రిలో ఆసుపత్రిని ఏర్పాటుచేసి వైద్యసేవలు అందించి చాగలమర్రి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు.

# కొత్తపెన్షన్లకు మోక్షమెప్పుడో



**నంద్యాల సిటి, ఆగష్టు 17, ప్రభాతవార్త:** వైకాపా ప్రభుత్వం కొత్త పెన్షన్ల మంజూరులో అంతులేని జాప్యం చేస్తుందని నంద్యాల మండలం టిడిపి నాయకులు మండ్ల గుర్రప్ప అగ్రహం వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం గత 8 నెలల నుంచి పెన్షన్లు మంజూరు చేయడం లేదన్నారు. దీంతో నంద్యాల జిల్లాలో ఎంతోమంది అర్హులు పెన్షన్ల కోసం అన్ని పత్రాలు సమర్పించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. అయితే పెన్షన్ల మంజూరు ఎప్పుడన్నది అంతుచిక్కని ప్రశ్నగా మారిందన్నారు. సాధారణంగా వైకాపా ప్రభుత్వ హయాంలో ఏడాదికి రెండుసార్లు కొత్త పెన్షన్లను మంజూరు చేసేవారన్నారు. ఇందులో భాగంగా జనవరిలో ఒకసారి జూలైలో ఒకసారి చొప్పున కొత్త పెన్షన్లు మంజూరయ్యేవి అన్నారు. ప్రస్తుతం జూలై, ఆగష్టు నెలలో కూడ కొత్త పెన్షన్లు మంజూరు కాలేదన్నారు. దీంతో ఎంతోమంది పేదలు ఎన్నోరకాలుగా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, పెన్షన్లు ఎప్పుడు వస్తాయా అని సచివాలయాల చుట్టు, ఎంపిడిఓ కార్యాలయాల చుట్టు ప్రదక్షణలు చేస్తున్నా అధికారులు స్పదించడం లేదన్నారు. ఈక్రమంలో టిడిపి పార్టీ తరుపున పోరాటం చేయడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సుబ్రమణేశ్వరస్వామి విగ్రహా ప్రతిష్టకార్యక్రమం



**నంద్యాల రూరల్, ఆగష్టు 17, ప్రభాతవార్త:** నంద్యాల మండలం పుసులూరు గ్రామంలో సుబ్రమణేశ్వ రస్వామి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా ప్రారంభమయింది. గురువారం ప్రారంభమైన ప్రతిష్టకార్యక్ర మాలు శనివారం అన్నదానంతో ముగుస్తాయని గుడి నిర్వాహకులు తెలిపారు. పుసులూరు గ్రామ ప్రజలు శ్రేయోభిలాషుల సహాయ సహాకారంతో 40 రోజుల లోపు గుడినిర్మాణం పూర్తిచేశారని కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే దస్తగిరి తెలిపారు. ఈకార్యక్రమంలో గోపిశెట్టి ప్రసాద్ దంపతులు, స్థల దాత దండే నాగప్రసాద్ దంపతులు, కరుణామయ విద్యాసంస్థల చైర్మన్ దండే వెంకటనరేష్ దంపతులు, విగ్రహాదాతలు మాజీ సర్పంచ్ సతీష్ దంపతులు గ్రామ ప్రజలు పాల్గొని ప్రతిష్ట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# సీపీఐ పోరాటంతోనే డ్రైనేజీ కాలువ పనులు ప్రారంభం

**పత్తికొండ, ఆగస్టు17, ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో గత నాలుగు రోజుల కిందట ఊరువాకిలి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు డ్రైనేజీ కాలువలను పూర్తి చేయాలని పత్తికొండ ఆర్డీవో కార్యాలయం ముందు సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టడంతో సంబంధిత అధికారులను పత్తికొండ ఆర్డీవో మోహన్‌దాస్ ఫోన్ చేయడంతో ఊరువాకిలి నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు రోడ్డు వెడల్పు లేదని అనవసరంగా షాపుల ముందు డ్రైనేజీ కాలువలు తీసి దాదాపు రెండు నెలలు కావస్తున్నా షాపుల యజమానులు నానా అవస్థలు పడుతున్నారని వ్యాపారాలు సరిగ్గా జరగడంలేదని తెలిపారు.కాలువలను తవ్వి డ్రైనేజీని పూర్తి చేయకుండా పనులు అర్థాంతరంగా నిలిచిపోవడంతో షాపు యజమానులు,ఇంటి యజమానులు సీపీఐ పార్టీని ఆశ్రయించడంతో సీపీఐ పోరాటం కొనసాగించిందన్నారు.సీపీఐ పోరాట ఫలితంగానే డ్రైనేజీ కాలువ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.పేదల పక్షాన నిరంతరం సీపీఐ పోరాటం చేస్తుందన్నారు.ఆ పోరాటం వల్లనే సంబంధిత అధికారులు డ్రైనేజీ పనులు ప్రారంభించారన్నారు.పత్తికొండ నియోజకవర్గంలో ప్రజల కోసం సీపీఐ పార్టీ అండగా ఉంటుందన్నారు.నియోజకవర్గంలో సీపీఐ పోరాటం వల్లనే అన్ని సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు.డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో షాపు యజమానులు,ఇంటి యజమానులు హర్షం వ్యక్తం చేశారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న తహశీల్దార్ రవికి సన్మానం



**తుగ్గలి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ తహశీల్దార్‌గా తుగ్గలి మండల తహశీల్దార్ రవి అవార్డు అందుకున్న సందర్భంగా గురువారం ఆయనకు తుగ్గలి ఎంపిటిసి రాజు,సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసులు,నాగేంద్ర,జర్నలిస్టు విజయ్‌లు పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిటిసి రాజు మాట్లాడుతూ తహశీల్దార్ రవి మండలంలోని ప్రజల సమస్యలను పరిష్కరించి మండలానికి మంచి గుర్తింపు తెచ్చారన్నారు. దీంతో జిల్లా అధికారులు ఆయన సేవలను గుర్తించి ఆయనకు ఉత్తమ అవార్డు ఇవ్వడం శుభపరిణామమన్నారు. రెవెన్యూ పరంగా ఏవైన సమస్యలు ఉంటే తక్షణమే స్పందించి వాటి పరిష్కారానికి తహశీల్దార్ ఎంతో కృషి చేస్తున్నారని అనతి కాలంలోనే తుగ్గలి మండలంలో మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవడమే కాకుండ అధికారులు,ప్రజా ప్రతినిధుల దృష్టిలో మంచి స్థానాన్ని పొందాలని మండలంలో పనిచేసే ప్రతిఒక్క అధికారి తహశీల్దార్ రవిని ఆదర్శంగా తీసుకుని మండలానికి మంచి పేరు తీసుకొచ్చేలా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగస్వామి,బెస్త తిమ్మప్ప, కుమ్మరి రంగస్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

# భారతదేశ ధృవతార అటల్ బిహార్ వాజ్‌పేయి



**కర్నూలు రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** భారతదేశ ప్రధానులలో ధృవతార లాంటివారు అటల్ బిహార్ వాజ్‌పేయి అని కోడుమూరు నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ మీసాల ప్రేమ్‌కుమార్ అన్నారు. గురువారం భారతరత్న,మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్‌పేయి వర్థంతి పురస్కరించుకుని నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరుతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ఘన నివాళులర్పించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సౌమ్యుడు,కవి,అజాత శత్రువు,ఉత్తమ పార్లమెంటేరియన్ అయినటువంటి వాజ్‌పేయి పాలనలో గ్రామాల అభివృద్ధి కోసం ప్రతి పల్లెకు రోడ్డు గ్రామ సడక్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి రైతు వారు పండించిన పంటను తక్కువ సమయంలో పట్టణానికి వచ్చి అమ్ముకునే విధంగా చేశారన్నారు. అలాగే రైతులు ఆర్థికంగా ఎదగడం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. నదుల అనుసంధానం అయితేనేమీ,జాతీయ రహదారులు వేయించడం జరిగిందన్నారు. విదేశాలతో సంబంధాలు,పారిశ్రామికంగా ఎదుగుదల,గరీబ్ కళ్యాణ్ యోజన అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మన్ననలు పొందిన వ్యక్తి అటల్ బిహార్ వాజ్‌పేయి అని అన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తిని స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులర్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సద్దల మధుకిషోర్,అనంత్, చిరంజీవి,వీరేష్, మహేశ్వరుడు, శంకరయ్య,వేణుగోపాల్,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంటుపల్లిలో దోమల నివారణకు మందు పిచికారి



**దేవనకొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బంటుపల్లి గ్రామంలో గురువారం దోమల నివారణకు డిడిటి 50శాతం మందును పిచికారి చేసినట్లు మలేరియా సబ్ యూనిట్ అధికారి సాయిబాబా తెలియజేశారు. జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి చంద్రశేఖర్ గ్రామాన్ని సందర్శించి దోమల వలన కలుగు వ్యాధులను గూర్చి మరియు వాటి నివారణ గూర్చి ప్రజలకు ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు వ్యాప్తి చెందకుండ ప్రతిఒక్కరు తమ చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాధాభాయి,సూపర్‌వైజర్ శ్రీధర్,ఆశాలు పాల్గొన్నారు.

# 22న పగిడ్యాల మండల సర్వసభ్యసమావేశం

**పగిడ్యాల, ఆగస్టు 17, ప్రభాతవార్త :** పగిడ్యాల మండల అభివృద్ధికార్యాలయంలో ఈనెల 22వతేదీన సాధారణ సర్వసభ్యసమావేశం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి బివి.రమణ తెలిపారు. గురువారం మండల అభివృద్ధి అధికారి బివి.రమణ మాట్లాడుతూ 18వతేదీన నిర్వహించవలసిన మండల సాధారణ సర్వసభ్యసమావేశం గ్రామపంచాయతీ పరిధిలోని9వవార్డు ఉపఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున 18వతేదీన జరగవలసిన మండల సాధారణ సర్వసభ్యసమావేశం 21వతేదీవరకు ఎన్నికలకోడ్‌ఉన్నందున 22వతేదీన మంగళవానం ఉదయం 11గంటలకు సాధారణ సర్వసభ్యసమావేశం నిర్వహించడం జరుగుతుంది కావున జెడ్పీటిసి సభ్యులు, కో-ఆపరేషన్ సభ్యులు, ఎంపిటిసీలు, గ్రామ సర్పంచ్‌లు, మండల స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. మండలస్థాయి అధికారులందరు తమ శాఖలకు సంబంధించిన, అమలులో ఉన్న ప్రభుత్వపథకాలపై క్లుప్తంగా తమ పగతి నివేధికలను ఆరుకాపీలను మండల అభివృద్ధి కార్యాలయంలో 18వతేదీలోపు సమర్పించాలన్నారు. సర్వసభ్య సమావేశానికి హాజరుకానీ అధికారుల జాబితాను తదుపరి చర్యనిమిత్తమై నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాల యానికి పంపడం జరుగుతుందనీ మండల అభివృద్ధి అధికారి బివి.రమణ తెలిపారు.

# పోస్టల్ ఉద్యోగుల సమావేశాలను విజయవంతం చేయండి

**నంద్యాల, ఆగష్టు 17, ప్రభాతవార్త :** పోస్టల్ ఉద్యోగుల సమావేశాలను విజయవంతం చేయాలని నంద్యాల పోస్టల్‌శాఖ ఎస్సీ, ఎస్టీ యూనియన్ నాయకులు, మాజీ సబ్‌పోస్టుమాస్టర్ బుట్టి పెద్దన్న తెలిపారు. గురువారం పట్టణంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26, 27 తేదిల్లో చెన్నై నగర ంలో సమావేశాలు ఏర్పా టు చేశామన్నారు. దీంతో పోస్టల్ ఉద్యోగులందరు తరలివచ్చి సమావేశం విజయవంతం చేయాలన్నారు.

# వైఎస్సార్సీపీ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించండి : ఎమ్మెల్యే గంగుల



**ఆళ్లగడ్డ, ఆగష్టు 17, ప్రభాతవార్త:** వైఎస్సార్సీపీ పార్టీ బలపరిచిన అభ్యర్థి నల్లజన లక్ష్మీదేవి గంప గుర్తుపై ప్రజలు తమ అమూల్యమైన ఓటును వేసి అత్యధికమెజార్టీతో గెలిపించాలని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి కోటకందుకూరు ప్రజలను కోరారు. ఆయన ఈసందర్భంగా ప్రజలతో సంబాషిస్తు కోటకందుకూరు గ్రామ సర్పంచ్ ఉప ఎన్నికల్లో వైఎస్సార్సీపీ బలపరిచిన అభ్యర్థి లక్ష్మీదేవిని గెలిపించాలన్నారు. ప్రజల సంక్షేమం కోరే ప్రజల ప్రభుత్వం ఏకైక ప్రభుత్వం మన వైసీపీ ప్రభుత్వం మాత్రమేనని కోటకందుకూరు గ్రామం మరింత అభివృద్ధి చెందాలన్న, మరింత సంక్షేమ పథకాలు అందాలన్నా లక్ష్మీదేవి గంప గుర్తుకు ఓటువేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా ప్రజలను ఎమ్మెల్యే గంగుల నాని కోరారు.

# నంద్యాల నుంచి చెన్నైకు ఎక్స్‌ప్రెస్ రైలు నడపాలి

**నంద్యాల విద్య, ఆగష్టు 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నంద్యాలకు రైల్వే సమస్యలను తెలుపుతూ నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచా బ్రహ్మానందరెడ్డి గుంతకల్లు రైల్వే డిఆర్ఎం మనిష్‌అగర్వాల్‌కు వినతిపత్రాన్నిఅందజేశారు. గురువారం గుంతకల్లు రైల్వే డివిజన్ డిఆర్ఎం నంద్యాల రైల్వేస్టేషన్‌ను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఎంపీ డిఆర్ఎంకు అనేక సమస్యలను వివరించారు. నంద్యాల నుంచి కర్నూలుకునేరుగా రైల్వేలైన్ ఏర్పాటు చేయాలని నంద్యాల రైల్వేస్టేషన్‌కు ఇంకా పలు సదుపాయాలు కావాలని కోరారు. సీనియర్ సిటిజన్స్, వికలాంగులు, ఒక ప్లాట్‌ఫాం నుంచి మరో ప్లాట్‌ఫాంకు మెట్లు ఎక్కడానికి చాల ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సమస్యను పరిష్కరించాలన్నారు. కౌలూరు, నెరవాడ దగ్గర రైల్వేగేటు మూసివేయడం ద్వారా రైతులు పొలాలకు వెళ్లే దారి కష్టంగా ఉందని అండర్ బ్రిడ్జి నిర్మించాలని కోరారు. నీళ్ల వర్షాకాలంలో నిల్వ ఉండడం వల్ల కష్టంగా ఉందన్నారు. మైసూరు నుంచి రేణిగుంట వరకు ఉన్న వారాంతపు ఎక్స్‌ప్రెస్ రైలును నంద్యాల వరకు పొడిగించాలని కోరారు. విశాఖపట్నం నుంచి కడప వరకు తిరిగే తిరుమల ఎక్స్ ప్రెస్‌ను నంద్యాల వరకు పొడిగించాలని దీనివల్ల గూడూరు, ఒంగోలు, నెల్లూరు, బాపట్ల, తెనాలి, నంద్యాల వారికి కనెక్షన్ వచ్చినట్లు ఉంటుందన్నారు. బనగానపల్లె, కోవెలకుంట్ల రైల్వేస్టేషన్‌లో రిజర్వేషన్ కౌంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. నంద్యాల నుంచి యర్రగుంట్ల రూట్‌లో కోచ్ ఇండికేషన్ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. బేతంచెర్లలో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లు అపాలని నంద్యాల నుంచి చెన్నైకి ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడపాలని డిఆర్ఎంను కోరారు. కడప నుంచి అరకొనం ప్యాసింజర్ రైలును నంద్యాల వరకు పొడిగించాలన్నారు. గుంటూరు, డోన్ ఎక్స్‌ప్రెస్ రైలును ధర్మవరం మరియు నర్సాపురం వరకు పొడిగించాలన్నారు. రాయలసీమ కోస్తాంధ్రకు ఉదయం పూట ఇంటర్‌సిటి ఎక్స్ ప్రెస్ రైలును ఏర్పాటు చేయాలని ఎంపీ పోచా కోరారు. పైసమస్యలకు డిఆర్ఎం మనిష్ అగర్వాల్ సానుకూలంగా స్పందించారు. సమావేశంలో ఎన్ఎండి జుబేర్‌బాష, జడ్ఆర్‌యు సిసి సీనియర్ డిఓఎం రైల్వే అఫీసర్లు, స్టేషన్ మేనేజర్ వెంకటాద్రి, దొరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఈఓఆర్‌డిఓ సిబ్బంది సన్మానము



**కోవెలకుంట్ల, ఆగష్టు 17, ప్రభాతవార్త :** కోవెలకుంట్ల మండల ఈఓఆర్‌డి రాదికను మండల పరిసత్ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఇటీవల అగస్టు 15వ తేదిన రాష్ట్ర ఉపముఖ్య మంత్రి అంజాద్ భాష చేతుల మీదుగా ఉత్తమ అదికారిగా ప్రసంశా పత్రము ఈఓఆర్‌డి రాదికకు అందుకున్నారు. దీనిని పురస్కరించుకుని గురువారము మండల పరిషత్ సిబ్బంది అమెను శాలువ కప్పి ఘనంగా సన్మానించారు ఈ కార్యాక్రమంలో మండల వైసిపి పార్టి అద్యక్షులు భీమిరెడ్డి ప్రతాపరెడ్డి మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెనొప్పి వచ్చిన వారికి టిపిఏ ఇంజెక్షన్ అందుబాటులో



**కర్నూలు అర్బన్, ఆగష్టు 17, ప్రభాతవార్త:** గుండెనొప్పికారణంగా వచ్చే మరణాన్ని తగ్గించడంలో భాగంగా ఈరోజు కర్నూలు మెడికల్ కళాశాలలోని కాన్ఫరెన్స్ హాల్‌లో డాక్టర్లకు, నర్సింగ్ సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి కార్డియాలజి విభాగాధిపతి డా.చంద్రశేఖర్ మాట్లాడుతూ గుండెనొప్పివచ్చిన రోగికి టిపిఏ ఇంజెక్షన్ ఇవ్వడం వల్ల పెషెంట్ త్వరగా కోలుకునే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గుండెనొప్పి వచ్చిన వారికి అక్కడ ఉండే సిహెచ్‌సి ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందికి అవగాహన ఇవ్వడం వల్ల గుండెనొప్పి వచ్చిన వారికి కమ్యూనిటి సెంటర్‌లో టిపిఏ ఇంజెక్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఈ ఇంజెక్షన్ ధర రూ.40 వేలు ఉండగా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఉచితంగా సప్లయి చేయడం జరిగింది. కావునా ప్రజలు గుండెనొప్పి వచ్చిన వారు సిహెచ్‌సి ఆసుపత్రికి వెళ్లడం వల్ల రోగికి ప్రాణపాయం తప్పుతుందన్నారు. త్వరలో సిహెచ్‌సి అసుపత్రిలో స్టేమి ప్రొగ్రామ్‌కు సంబంధించి పరికరాలను అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. కర్నూలు, నంద్యాల జిల్లాల్లో 15 స్టేమి ప్రొగ్రామ్‌లు కండక్ట్ చేసినట్లు డాక్టరు చంద్రశేఖర్ ఈసందర్భంగా గుర్తుచేశారు. ఈసదస్సుకు కమ్యూనిటి సెంటర్‌లో ఉండే డాక్టర్లు ఏరియా నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నట్లు కార్డియాలజి విభాగాధిపతి డా.చంద్రశేఖర్ తెలిపారు.

# ప్రభుత్వ వైద్యశాలలో నర్సింగ్ విద్యార్థులను వేధిస్తున్న వైద్యుడిపై చర్యలు తీసుకోవాలి



**కర్నూలు విద్య, ఆగష్టు 17, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యశాలలో నర్సింగ్ విద్యార్థులను వేధిస్తున్న వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ కమిటీ అధ్వర్యంలో డిఎంఅండ్‌హెచ్ఓ గిడ్డయ్యకు వినతి పత్ర అందించారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా అధ్యక్షులు రంగప్పలు మాట్లాడుతూ కల్లూరు ప్రభుత్వాసుపత్రిలో నర్సింగ్ విద్యార్థులను వేదిస్తున్న వైద్యుడిపై చర్యలు తీసుకోవాలి. కర్నూలు నగరంలో ఉన్న ఆదర్శ నర్సింగ్ స్కూల్‌లోని ఏఎన్ఎం కోర్సులలో చేరిన మొదటి సంవత్సరం విద్యార్థులు కోర్సు నిబంధనల ప్రకారం మూడు నెలలు విద్యార్థులు ఏదైనా హాస్పటల్‌లో పనిచేయాల్సి ఉంటుంది. అలా కల్లూరులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి విద్యార్థినిలను రెండు నెలలుగా అక్కడ ఉన్న డాక్టరు విద్యార్థినిలను ఇబ్బంది పెట్టడం వల్ల విద్యార్థులు మానసికంగా ఇబ్బందిపడి పిహెచ్‌సికి వెళ్లలేకపోతున్నారని పేర్కొన్నారు. విద్యార్థినిలను మానసికంగా, లైంగికంగా వేధిస్తున్న డాక్టర్‌పై పూర్తిస్థాయి విచారణచేసి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు సాయి ఉదయ్ అమర్ నరసింహ, నగర నాయకులు కోరారు.

# ఘనంగా ఏపియుడబ్ల్యుజె ఆవిర్భావ వేడుకలు




**మంత్రాలయం, ఆగష్టు 17, ప్రభాతవార్త:** నియోజ కవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఏపియుడబ్ల్యుజె ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు చాంద్‌భాష ఆధ్వర్యంలో నిర్వహించా రు.ఈ వేడుకలను పురస్కరించుకొని జర్నలిస్టులు మంత్రాలయంలోని అనాథలకు పండ్లు,బ్రెడ్లు పంచిపెట్టారు. యూనియన్ ఆధ్వర్యంలో వివిధ రకాల సామాజిక కార్యక్రమాలు చేపడతామని పాత్రి కేయులు తెలిపా రు. తాలుకా ప్రధాన కార్యదర్శి జయరాజు, మండల అధ్యక్షులు భీమరా య,ఆర్గనైజింగ్ కార్యదర్శి హుసేని పాత్రికేయులు గోవిందు,రఘు,శేఖర్,రామస్వామి, నాగరాజు,సాగర్,రవి,వీరేష్,రఫి పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సహాయం



**హొళగుంద, ఆగష్టు 17, ప్రభాతవార్త :** మండల పరిధిలోని నెరణికి గ్రామానికి చెందిన నీలకంఠ(36) గత కొంతకాలంగా అనారోగ్యంతో భాదపడుతూ రెండ్రోజుల క్రితం మృతిచెందడం జరిగింది. అయితే మృతుడు మరణించాడన్న వార్త తెలుసుకున్న 2001-02 పదవ తరగతి పూర్వ విద్యార్థులు మృతుడు నీలకుంఠ కుటుంబాన్ని పరామర్శించి రూ.83,200ల నగదు మృతుడి భార్య సుప్రియకు ఆర్థిక సహాయం అందచేశారు. మృతుడు నీలకంఠకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. పూర్వ విద్యార్థులు తమవంతుగా ఈ సహాయం అందచేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా మృతుడి కుటుంబానికి 2001-02బ్యాచ్ అండగా ఉంటుందని మృతుడి భార్యకు భరోసా ఇచ్చారు.

# మంచినీటి సరఫరాకు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు..



**కోసిగి, ఆగష్టు 17, ప్రభాతవార్త :** మేజరు గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ వార్డులలో మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు అవసరమైన మంచినీటి పథకంకు సంబందించి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని మేజరు గ్రామ సర ్పంచ్ సంజిపోగు అయ్యమ్మ తెలిపారు..గురువారం కోసిగి సమీపంలోని దుద్ది రిజర్వాయర్ వద్ద వేసిన మంచినీటి బోరు పైపుకు సంబందించి పంచాయతీ సిబ్బందితో కలసి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేసారు.. ఈ సందర్బంగా సర్పంచ్ అయ్యమ్మ మాట్లాడుతూ మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు, మండల ఇంచార్జి మురళీమోహన్‌రెడ్డి సహకారంతో, సీనియర్ నాయకులు మాణిక్యరాజు ఆధ్వర్యంలో మంచినీటి సరఫరాలో జాప్యం ఉండకూడదనే సలహాతో ఈ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..ఈ దుద్ది రిజర్వాయర్ సమీపంలో మూడు బోరులు వేయడం జరిగిందని. అక్కడి నుండి పైప్‌లైన్ ద్వారా కోసిగికి నీటి సరఫరా జరుగుతుందన్నారు.. అయితే విద్యుత్ సరిగా అందకపోవడంతో నీటి సరఫరా కూడా సక్రమంగా కోసిగికి వచ్చేది కాదన్నారు.. అయితే ఈ విషయాన్ని ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు కృషి చేయడం జరిగిందన్నారు..దీంతో గ్రామంలో పలు వార్డులకు నీటి సరఫరాను పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందన్నారు..ఈ కార్యక్రమంలో వైకాపా యువనాయకులు సంజిపోగు రాజేష్, పంచాయతీ సిబ్బంది మధుసూదన్‌రావు, రామకృష్ణ, ఉసేని, నరసప్ప, బాష, గోవిందు, చిన్న నరసింహులు, రాము తదితరులు పాల్గొన్నారు..

# బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి ; ఎంపీడీఓ



**గడివేముల, ఆగస్టు17, ప్రభాతవార్త ;** బడిఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో జీఈఆర్ సర్వేపై విద్యా సంక్షేమ సహాయకులతో జరిగిన వర్క్‌షాపులో ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప మమాట్లాడుతూ గడివేముల మండలంలోని బడిఈడు పిల్లలందరూ పాఠశాలలో ఉండేవిధంగా చూడాలని, ఇది మీ బాధ్యతగా భావించి పిల్లల ందరినీ పాఠశాలల్లో నమోదు చేయాలని విద్యాసంక్షేమ సహాయకులకు సూచించారు. సర్వేలో ఎవరైనా పిల్లలను బడిబయట గుర్తిస్తే వారిని వెంటనే పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ సమావేశంలో ఎంఈఓ విమలాదేవి మాట్లాడుతూ మంలంలోని 228 మంది వలంటీర్లకుగానూ 220 వలంటీర్లు సర్వే పూర్తి చేశారని, మిగిలిన వలంటీర్లు అందరితో సర్వే పూర్తి చేయించాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చదువును మధ్యలో మానేసి తిరిగి చదువు కొనసాగించాలని కోరుకునే వారు ఓపెన్ స్కూల్ క్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియెట్ చదువులకు అవకాశం ఉందని, అలా ఎవరైనా విద్యార్థులు గుర్తిస్తే వారిని వెంటనే ఓపెన్ స్కూల్‌లో నమోదు చేయించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు.

# సుబ్బరాయుడు చిత్రపటానికి నివాళులర్పించిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, ఆగస్టు17, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని చెరువుపల్లె గ్రామానికి చెందిన శరత్‌కుమార్ తండ్రి సుబ్బరాయుడు గతనెల రోజుల క్రితం మరణించడం జరిగింది.గురువారం సుబ్బరాయుడు వైకుంత సమారాధన కార్యక్రమం నిర్వహిస్తుండగా విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి,రాష్ట్ర థ్రాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి వారి నివాసానికి చేరుకుని సుబ్బరాయుడు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ సుబ్బరాయుడు ఆత్మకు శాంతిచేకూరాలని వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఆమె తెలిపారు.

# బాల్యవివాహాలు చేస్తే భారీ మూల్యం తప్పదు



**బేతంచెర్ల, ఆగస్టు17, ప్రభాతవార్త:** బాలలకు చిన్న వయస్సులో వివాహం చేస్తే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని బాలల సంరక్షణ అధికారిణి టి.శారద హితవు పలికారు.గురువారం పట్టణంలోని పూసల కులంలోని ఆరు మంది బాలలకు వివాహం చేస్తున్నారన్న సమాచారం మేరకు కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్ ఆదేశాల మేరకు పూసల కుటుంబాల పెద్దలను కలిసి బాల్య వివాహాల పై అవగాహన కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చట్టప్రకారం 18 సంవత్సరాల బాలికలకు 21 సంవత్సరం బాలురులకు వయస్సు నిండిన తరువాతనే వివాహం చేయాలని లేనియెడల బాల్యవయస్సులో వివాహాలు చేస్తే అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు.బాలికలకు చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల రక్తహీనత,అనారోగ్య సమస్యలతోపాటు పుట్టబోయే పిల్లలు అంగవైకల్యంగా పుట్టడం జరుగుతుందని దీని వల్ల అన్ని రకాలుగా నష్టపోవాల్సి వస్తుందన్న విషయాన్ని తల్లిదండ్రులు గుర్తించాలని ఆమె కోరారు.బాల్యవివాహాలు చేస్తే బాల్యవివాహాల నిషేధిత చట్ట ప్రకారం తల్లిదండ్రుల పై కేసు నమోదుతోపాటు జైలు శిక్ష అమలు చేయడం జరుగుతుందన్నారు.దీంతో పూసల కుటుంబాలకు చెందిన పెద్దలు వారి కులంలో బాల్యవివాహాలు చేయమని జరుగుతున్న నష్టాన్ని నివారించుకునేందుకు కట్టుబడి ఉంటామని రాతపూర్వకంగా రాసి ఇచ్చినట్లు ఆమె తెలిపారు.ఆమెతోపాటు ఐసీడీఎస్ సోషల్ వర్కర్ నరసింహులు,చైల్డ్ హెల్ప్‌లైన్ కో ఆర్డినేటర్ సుంకన్న,బీబీఏ కోఆర్డినేటర్ తిమ్మారెడ్డి,లైఫ్ రక్తసహాయక బృందం కార్యదర్శి శ్రీనివాసులు,స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నులిమేద్దాం



**అవుకు, ఆగస్టు17, ప్రభాతవార్త:** అవుకు మండలం లోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వినోద్ కుమార్ మరియు డాక్టర్ నవీన్ మంగంపేటలోని పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు.జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రలు తీసుకొనటువంటి 1-19 సంవత్సరాల లోపు పిల్లలకు గురువారం మాస్ ఆఫ్ డీవార్మింగ్ డే కార్యక్రమంలో మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు,కళాశాలలు మరియు బడిబయట ఉన్న పిల్లలకు మాత్రలను పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ నులిపురుగులు సోకిన పిల్లలు రక్తహీనత,పోషకాహార లోపం,ఆకలి మందగించడం,కడుపునొప్పి,వికారం, వాంతులు,విరోచనాలు,బరువు తగ్గడం మొదలగు వివిధ ప్రమాదకరమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ సూపర్‌వైజర్ బి.మల్లేశ్వరి,కమల్ సాహెబ్,వేణుగోపాల్‌రాజు,దానమ్మ,థెరిసమ్మ,పాఠశాల ఉపాధ్యా యులు,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్,ఆరోగ్య కార్యకర్తలు,అంగన్‌వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాంబశివుడిని పరామర్శించిన బీసీ రామనాథరెడ్డి



**బనగానపల్లెరూరల్, ఆగస్టు17, ప్రభాతవార్త:** బనగానపల్లె నియోజకవర్గం పరిధిలోని అవుకు మండలం గోకులదిన్నె గ్రామానికి చెందిన సాంబశివుడు పొలంలో పనిచేస్తుండగా పాము కాటుకు గురికావడం జరిగింది.ఇందులో భాగంగానే నంద్యాల పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సోదరుడు బీసీ రామనాథరెడ్డి గురువారం ఆసుపత్రికి చేరుకుని సాంబశివుడిని పరామర్శించారు.అనంతరం డాక్టర్‌తో మాట్లాడి సాంబశివుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# పత్రికలపై దాడిచేయడం ప్రజాస్వామ్యంపై దాడిచేయడమే

**కర్నూలు న్యూసిటి, ఆగష్టు 17, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్‌జర్నలిస్టుల 66వ అవిర్భావ దినోత్సవం సమావేశం గురువారం నగరంలోని మౌర్యా ఇన్‌లో నిర్వహించబడింది. సమావేశానికి జిల్లా టిడిపి అధ్యక్షులు బిటి నాయుడు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ వారి రాజ్యాంగంలోని ఆర్టికల్19-ఎ భావ, వాక్‌స్వాతంత్ర్యపు హక్కు ఉంది. ట్రాయ్ రూల్స్ ప్రకారం ప్రజల కోసం ఉచితంగా ప్రచారంచేసిన, రాసినా ప్రభుత్వం నిషేధించడం విధించకూడదని ఉంది. ప్రజాస్వామ్యానికి పత్రికా స్వేచ్ఛ నిజమైన స్వేచ్ఛ అని రాజ్యాంగ నిబంధనలు, ట్రాయ్ రూల్స్ సుప్రీం నిబంధనల్లో ఉన్నా యి. వీటన్నింటిని మన రాష్ట్రముఖ్యమంత్రి పక్కదారి పట్టించి రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారని విమరి ్శంచారు. ప్రజాస్వామ్యానికి కాపలదారులుగా ఉండే పత్రికలు చీకటి జీఓల వల్ల పత్రికలకు, ఛానళ్ళకు సంకెళ్లు కట్టడం, గంతలు కట్టడం జరిగిందన్నారు. పత్రికల వారిపై, ఛానళ్ళపై వైసీపీ వారి దాడుల బారీన పడిన వారిని కాపాడేందుకు తెలుగుదేశం పార్టీ న్యాయ విభాగం పోరాడుతుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ వీరికి ఎల్లవేళల అండగా ఉంటుందన్నారు.

## రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యం - మాజీ ఎమ్మెల్యే బీసీ



**బనగానపల్లెరూరల్, ఆగస్టు17, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బనగానపల్లె మ ండలంలోని రామతీర్థం గ్రామంలో మూడవ రోజు గురువారం భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గ్రామానికి చేరుకోగానే స్థానిక టీడీపీ నాయకులు, గ్రామ ప్రజలు పూలవర్షం కురిపిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బీసీ ఇంటింటికి తిరుగుతూ ఇటీవలే జరిగిన మిని మహానాడులో తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మిని మేనిఫెస్టోను అక్కడి ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడు తూ భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్‌సిక్స్‌లో మహాశక్తి కార్యక్రమాలతోనే అందరికి న్యాయం జరుగుతుందన్నారు. అదే విధంగా నారా చంద్రబాబు నాయుడు మహిళలకు ప్రాధాన్యం ఇస్తూ ఈ పథకాలను రూపొందించడం జరిగిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి న్యాయంగా అందించడం జరిగిందన్నారు. అయితే ఈ వైసీపీ ప్రభుత్వం ఒక ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన తరువాత నవరత్నాలు అనే పథకాలు తీసుకురా వడం జరిగిందని, కాని గతంలో ఇచ్చే పథకాలనే ఇలా పేర్లు మార్చి వారు ఏవో కొత్తగా ఇస్తున్నట్లు చెప్పుకుంటు న్నరన్నారు. కాని ఇప్పుడు ఇస్తున్న పథకాలు కూడా నిబంధనల పేరుతో అర్హులైన వారికి కూడా అనర్హులుగా ప్రకటిస్తున్నరన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి నిత్యావసర సరుకులు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ చార్జీలు, వంట గ్యాస్, డీజీల్, పెట్రోల్ తదితర వస్తువుల ధరలు ఆకాశన్నంటాయని ఇవి సామా న్య ప్రజలు కొనలేకపోతున్నారన్నారు. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని నారా చంద్రబాబు నాయుడు భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్‌సిక్స్ పథకాలు తీసుకురావడం జరిగిందన్నారు. ఇందులో మహాశక్తి పథకంలో తల్లికి వందనం పేరుతో ప్రతిఒక్క తల్లికి ఎంత మంది పిల్లలు చదువుతుంటే అంత మందికి ఒక్కొక్కరికి రూ.15వేలు ఇవ్వడం జరుగుతుందన ్నారు. అదే విధంగా ఆడబిడ్డ నిధి ద్వారా 18 సంవత్స రాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500లు చొప్పున ఏడాదికి రూ.18వేలు ఇవ్వడం జరుగుతుం దన్నారు. అలాగే ప్రతి మహిళకు ఉమ్మడి జిల్లాలో ప్రయాణించేందుకు ఉచితంగా బస్సు సౌకర్యాన్ని కూడా కల్పించడం జరుగుతుంద న్నారు. అదే విధంగా అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతన్నకు ఏడాదికి రూ.20వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదే విధంగా నిరుదో ్యగ యువతను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో యువగళం నిధి ద్వారా నెలకు రూ.3వేలు చొప్పున సంవత్సరానికి రూ.36వేలు ఇవ్వడం జరుగుతుందని అదే విధంగా అధికారం చేపట్టిన తరువాత ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని తెలిపారు. దీపం పథకం ద్వారా రేషన్‌కార్డు కలిగిన ప్రతి పేదవాడికి సంవత్సరానికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ఇంటికి కుళాయి కనెక్షన్ ఇవ్వడం జరుగుతుంద న్నారు. పెరిగిన ఈ ధరలు సామాన్య ప్రజలకు అందుబాటులోకి రావాలంటే అది తెలుగుదేశం పార్టీ నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుం దని రానున్న 2024 ఎన్నికల్లో టీడీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మె ల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ప్రజలను కోరారు. మాజీ ఎంపిపి అంబాల రామకృ ష్ణారెడ్డి, టీడీపీ నాయకు లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో రైల్వే డిఆర్‌ఎం పూజలు

**మహానంది, ఆగష్టు 17, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్ర మైన మహానందీశ్వరుని దర్శనార్థం గుంతకల్లు రైల్వే డిఆర్‌ఎం మనిష్ అగర్వాల్ కుటుంబ సమేతంగా వచ్చారు. ఆలయ దర్శనానికి వచ్చిన ఆయన ఇఓ చంద్రశేఖర్‌రెడి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలంకార మండపంలో వేదపండితుల అశీర్వవచనం చేశారు. కండువాతో సన్మానించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

**మహానంది క్షేత్రంలో ధర్మకర్తల శిక్షణా తరగతులు :** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందిలో రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయశాఖ పరిపాలన సంస్థ మరియు మహానంది దేవస్థానం సంయుక్తంగా ధర్మకర్తల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈకార్యక్రమానికి ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి, సీతా డైరెక్టరు రామచంద్రరావు, దేవాదాయశాఖ అడ్వయిజర్ జ్వాలా శ్రీకాంత్‌లు పాల్గొన్నారు. అనంతరం చైర్మన్, ఇఓలు మాట్లాడుతూధర్మకర్తలు దేవాలయాల వ్యవస్థకు మూలమని దేవుని ఆస్తులను రక్షిస్తు నిత్య ధూపదీప నైవేద్యాలకు సహకరిస్తుండాలని తెలిపారు.

## ఎరువులు మరియు పురుగు మందుల దుకాణాల తనిఖీ

**అవుకు, ఆగస్టు17, ప్రభాతవార్త:** అవుకు మండల వ్యవసా



యాధికారి అబ్దుల్ హాక్ పట్టణంలోని సాయికిరణ్ ఫర్టిలై జర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ మరియు మద్దిలేటిస్వామి ఫెస్టిసై డ్స్ దుకాణాలను గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ స్టాక్ రికార్డులను, గోడౌన్‌లో గల ఫిజికల్ స్టాక్‌ను పరిశీలించడం జరిగిందని అదే విధంగా తప్పకుండా ప్రభుత్వంచే అనుమతి పొందిన మందులను విక్రయించాలని మరియు రైతులకు బిల్లులు అందజేయాలని స్టాక్ బోర్డు తప్పకుండా ప్రతి రోజు అప్‌డేట్ చేయాలని లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోనబడతాయని డీలర్లకు తెలియజేశారు.

## ఎటువంటి లోపాలకు లేకుండ ఓటర్ల జాబితాను రూపొందించేందుకు తగిన చర్యలు చేపడతున్నాం

### - నూతన ఓటర్స్ ప్రక్రియ కోసం స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేయండి - ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్‌కుమార్



**ఆదోని రూరల్, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ఇంటింటి సర్వే మరియు స్పెషల్ సమ్మర్ రివిజన్-2024కార్యక్రమాన్ని విజయవంతంగా ఎటువంటి లోపాలకు ఆస్కారం లేకుండ పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను జనవరి 5, 2024న ప్రచురించేందుకు తగిన చర్యలు చేపడుతున్నామని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా అందుకు సహకరించాలని ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పెషల్ సమ్మర్ రివిజన్-2024కార్యక్రమంపై తహశీల్దార్ వెంకటలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ రఘునాథ్‌రెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అనుపమతో కలిసి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే మరియు స్పెషల్ సమ్మర్ రివిజన్-2024కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలన్నారు. అందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని తెలిపారు. ప్రధాన ఎన్నికల అధికారి వారి ఆదేశాల మేరకు స్పెషల్ సమ్మర్ రివిజన్-2024లో ఎక్కడా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండ భాద్యతాయుతంగా నిర్వహిస్తామన్నారు. ఎఈఆర్‌ఓ, బూత్ లెవెల్ అధికారులకు ఇప్పటికే స్పెషల్ సమ్మర్ రివిజన్-2024కార్యక్రమానికి సంబంధించిన శిక్షణ తరగతులు నిర్వహించామని ఆగస్టు 21, 2023వరకు బూత్ లెవెల్ స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేయడం జరుగుతుందని ఆ తర్వాత అందుకు సంబంధించిన మార్పులు, చేర్పులు తొలగింపులు చేయడం జరుగుతుందన్నారు. బూత్ లెవెల్ స్థాయి అధికారులతో ఇంటింటి ఓటర్ల పరిశీలన చేస్తున్న సమయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎటువంటి అపోహాలు ఉండకుండ అన్ని రకాల పార్టీలకు సంబంధించిన వారు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకుని వారు కూడా భాగస్వాములు అయ్యేలా చూడాలని బూత్‌స్థాయి ఏజెంట్ల జాబితాను ఎన్నికల అధికారి వారి గుర్తింపు అన్ని పార్టీల నాయకులు బూత్ లెవెల్ ఏజెంట్లను, వైసిపి, టిడిపి పార్టీ మినహా మిగిలిన పార్టీ వారు సమర్పించ లేదు కావున గుర్తింపు పొందిన అన్ని పార్టీల నాయకులు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి వారి జాబితాను కార్యాలయంకు సమర్పించి సహకరించాలని సబ్ కలెక్టర్ నాయకులకు సూచించారు. నూతన ఓటర్స్ కొరకు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించి 18సం॥లు ఉన్న భారతీయ పౌరునికి ఓటు హక్కు యొక్క ప్రాధాన్యతను వారికి వివరించి నూతన ఓటర్స్‌గా ఏర్పాటు చేయుటకు వారి నుండి సంబంధిత పత్రాలు తీసుకుని జనవరి 5వ తేదీన ప్రచురించనున్న చివరి జాబితాలో వారిని పొందుపరచగలమని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం పూర్తయ్యేవరకు ప్రతి మంగళవారం నియోజకవర్గస్థాయిలో ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఈఆర్‌ఓ, ఎఈఆర్‌ఓ స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తామని అలాగే ప్రతి బుధవారం జిల్లా స్థాయిలో కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి వారి కార్యాలయంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతందన్నారు. ఇంటింటి సర్వే మరియు స్పెషల్ సమ్మర్ రివిజన్-2024కార్యక్రమం గురించి ప్రజల్లో అవగాహణ కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని, పోలింగ్ స్టేషన్లకు కొన్ని ప్రాంతాలలో వెళ్లడానికి సరైన మార్గం లేదని అటువంటి వాటిని మార్చి వేరే ప్రదేశంలో ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఈ కార్యక్రమం గురించి పాంప్లేట్స్, పత్రిక ప్రకటన, సిటీకేబుల్ చానల్, సినిమా థియేటర్‌లో స్లైడ్స్, ఎఫ్ఎం రేడియోల మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని అధేవిధంగా అటువంటి పోలింగ్ స్టేషన్ల గురించి తగిన చర్యలు తీసుకుంటామని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సబ్‌కలెక్టర్ తెలిపారు.

## ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే మళ్లీ గెలిపిస్తాయి



**చాగలమర్రి, ఆగస్టు17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలే తిరిగి మళ్లీ వైసీపీని గెలిపిస్తాయని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం చాగలమర్రిలోని సెయింట్ ఆన్స్ స్కూల్ ఎదురుగా ఉన్న అష్రఫ్‌నగర్‌లో వైసీపీ నాయకుడు, వ్యాపారవేత్త మాలిబాషా నిర్మించిన నూతన గృహప్రవేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై గృహాన్ని ప్రారంభించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజ లందరికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతు న్నాయని సంక్షేమంతోపాటు అభివృద్ధి పరుగులు పెడుతున్నాయని ఆయన అన్నారు. తాలుకాలో కోట్ల రూపాయల నిధులతో రోడు ్ల, వంతెనలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నయన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వం పై విషం చిమ్ముతున్నాయని ఒక్కసారి సంక్షేమాన్ని, అభివృద్ధిని చూడాలన్నారు. నీతిఆయోగ్ ఇచ్చిన సర్వే నివేదికలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో సంక్షేమ పథకాలు పేదరిక నిర్మూలనలో కీలకపాత్ర పోషిస్తున్నాయని తెలిపిందన్నారు. 2019-2023 మధ్య కాలంలో పేదరికంగ గణనీయంగా తగ్గిందని సర్వే నివేదించిందన్నారు. గత తెలుగుదేశం పాలనలో 19.64శాతం ఉన్న పేదరికం నేడు 12.84శాతానికి తగ్గినట్లు సర్వే తెలిపిందన్నారు. ప్రతిపక్ష పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు వైసీపీ ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక యాత్రల పేరుతో రాష్ట్రంలో పర్యటిస్తూ ప్రజలను రెచ్చగొడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నరన్నారు. ఎవ్వరు ఎన్ని కుట్రలు పన్నిన కూడా 2024 ఎన్నికల్లో ప్రజలు తిరిగి వైసీపీ మద్దతు ఇచ్చి మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే ముఖ్యమంత్రిగా గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అక్కడక్కడ జరుగుతున్న ఉప ఎన్నికల్లో వైసీపీ మద్దతుదారులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీసెల్ ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్, ఎంపిపిలు వీరభద్రుడు, గజ్జల రాఘవేం ద్రారెడ్డి, మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, మండల ఉపాధ్య క్షులు ముల్లా రఫి, ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్, నరసింహారెడ్డి, అబ్దుల్లా, షబ్బీర్, మాబుసున్నా, జిలాని

## ప్రభుత్వాలకు సమాజానికి దిశా నిర్ధేశం జర్నలిస్టులు

### - ఘనంగా ఏపీడబ్ల్యుజే 67వ అవిర్బావ దినోత్సవాలు
### - జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సభ్యులకు సన్మానం -ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి



**నంద్యాల క్రైం, ఆగష్టు 17, ప్రభాతవార్త:** ఏపీడబ్ల్యుజే రాష్ట్ర పిలుపు మేరకు నంద్యాల పట ్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాల శ్రీ వివేకానంద ఆడిటోరియంలో గురువారం ఏపీడబ్ల్యుజే 67వ అవిర్భావ దినోత ్సవ వేడుకలు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండే శ్యాంసుందర్‌లాల్, నంద్యాల జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చీకటి చలం బాబు, లక్ష్మీనరసింహ, అలియాస్‌మధు మణికంత, ఉస్మాన్ కమిటీ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ డా. రామకృష్ణారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖాదరబాదర నరసింహారావు, సీనియర్ న్యాయవాది తులసిరెడ్డి హాజరయ్యారు. సేవ్ జర్నలిజం డే అనే అంశంపై ప్రధానంగా సమావేశంలో ఏపీడబ్ల్యుజే సీనియర్ జర్నలిస్టులు జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా గౌరవాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి, శశిశేఖర్ వర్మ, మాజీ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు శ్రీరామమూర్తి, ప్రభాకర్‌రెడ్డిలు జర్నలిస్టుల సమస్యలు నాటి పరిస్థితులు గతంలో జరిగిన సంఘటనల్లో పాత్రికేయులు ఎదుర్కొన్న సమస్యలు వారి పరిష్కారానికి యూనియన్ యొక ్క సహకారం నేటి పరిస్థితుల్లో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు వాటిని ఎలా ఎదుర్కొవాలి ప్రభుత్వాలు జర్నలిస్టుల రక్షణ, సంక్షేమానికి చేయాల్సి న ప్రతే ్యక చట్టాలను తెలియజేశారు. ముందుగా ప్రింట్ అండ్‌ఎలక్ట్రానిక్ మీడియా కార్యవర్గ సభ్యులకు సన్మానంచేశారు. ముఖ్య అతిధులు ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వాలకు, సమాజానికి దిశా నిర్దే శం చేసే జర్నలిస్టులు అని తెలిపారు. జర్నలిస్టులు లేకపోతే సమాజంలో ఎక్కడ ఏ సంఘటన జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంటుందున్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ఎత్తిచూపుతూ ప్రభుతా ్వనికి తెలియేసి వాటిని పరిస్కరించేదిశగా నిరంతరం శ్రమిస్తున్న పాత్రికేయ వృత్తి ఎంతో బాధ్యతతో కూడుకున్నది అన్నారు. కరోనా సమయంలో మీడియా ఎంతో కీలకపాత్ర వహించిందన్నారు. తమ ప్రాణాలుసైతం లెక్కచేయకండా కుటుంబాలకు దూరంగా సహసాపేతంగా విధులు నిర్వహించారన్నారు. జర్నలిస్టులు వాస్తవ వార్తలను ఏవరికి భయపడకుండా వార్తలు రాయాలని, వ్యక్తిగత కక్షలతో వార్తలు రాయరాదన్నారు. శిలా ్ప కుటుంబానికి ప్రతే ్యక స్థానం విజయాలు వరించాయంటే అదే జర్నలిస్టుల ఘనత అన్నారు. ఉన్నత విలువలతో పనిచేసిన ప్రతి జర్నలిస్టులకు శిల్పా కుటుంబం ఎల్లప్పుడు అండగా నిలుస్తుందన్నారు. మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ తాను అధికారంలో ఉన్న సందర ్భంలో నంద్యాల ప్రాంతాన్ని జర్నలిస్టుల సూచనలు, సలహాలతోనే అభివృద్ధి చేశామన్నారు. పట్టణంలో ఎన్‌టిఆర్ కాంప్లెక్స్, టౌన్ హాల్, సమ్మర్ స్టోరేజ్ పార్కు ఏర్పాటు చేశామన్నారు. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పాత్రికేయులు ఐక్యతతో సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వా లు జర్నలిస్టుల అభివృద్దికి సంక్షేమానికి పాటుపడాలని కోరారు. సీనియర్‌పాత్రికేయు లు జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీడబ్లు ్యజేలో వున్న జర్నలిస్టులు మహాబలవంతుల ని, ఎన్నో కేసులు, దాడులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఏపీడబ్ల్యుజే రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామమూర్తి, శశిశేఖర్ శర్మ మాటా ్లడుతూ ఏపీడబ్ల్యుజేలో అత్యధిక సభ్యత్వం కలిగిన యూనియన్‌గా జర్నలిస్టుల సంక్షేమానికి కృషిచేయడం జరుగుతుందన్నారు. నాటి మీడియా పరిస్థితులు ఎదుర్కొంటున్న సమస్యలు అనుభవాలను ఆటుపోట్లను తెలిపారు. రాష్ట్రకార్యవర్గ సభ్యులు కండేశ్యాంసుందర్‌లాల్, మధు, ఉస్మాన్‌లు మాట్లాడుతూ జర్నలిస్టులు లేకపోతే ప్రపంచంలో ఎక్కడ ఏమి జరుగుతుందో తెలి యదన్నారు. జర్నలిస్టులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న కీలక నిర్ణ యాలు ఎంతో ఇబ్బందులకు గురిచేయడంతో పాటు జర్నలిస్టుల జీవితాలకు ప్రశ్నత రంగా మారిందన్నారు. ఈకార్యక్రమంలో ఏపీయుడబ్ల్యుజే జిల్లా ఉపాధ్యక్షులు, బనగానపల్లె వార్త పీసీ ఇన్‌చార్జ్ సాధనగిరి రామదాసురెడ్డి, ఎల క్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు, 99టీవీ మదార్, కార్యవర్గ సభ్యులు శేఖర్‌రెడ్డి, ఓబులేసు, రఘురామయ్య, బాలు, విజయ్, శ్రీనివాసులు, బాలకృష్ణ, జిల్లాకార్యవర్గ సభ్యులు, ఉపాధ్యలు

## జర్నలిస్టుల రక్షణకు చట్టం తీసుకురావాలి

### ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం



**కర్నూలు, ఆగష్టు 17, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఏపీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షుడు ఐవీ సుబ్బారావు డిమాండ్ చేశారు. గురువారం ఏపీయూడబ్ల్యూజే 67వ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని నగరంలోని మౌర్యాఇన్ హోటల్ పరిణయ ఫంక్షన్ హాల్ లో జర్నలిస్టులపై దాడులు, అక్రమ కేసులు - ప్రభుత్వ వైఖరి పై అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఈ.ఎన్. రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం కేంద్ర కమిటి సభ్యులు ఎంఎ గఫూర్, టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు బీటీ నాయుడు, టీడీపీ కర్నూలు ఇన్‌చార్జి టీజీ భరత్, డీసీసీ అధ్యక్షులు సుధాకర్‌బాబు, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మునెప్ప, సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్, జనసేనా నాయకులు హర్షద్‌తో పాటు వివిధ ప్రజాసంఘాలు, విద్యార్థి, యువజన సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ రౌండ్‌టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి సుబ్బారావు మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది పాత్రికేయులపై దాడులు చేయడమే కాకుండా వారిపై అక్రమ కేసులు బానాయించారని విమర్శించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పాలక వర్గం పనితీరును వేలెత్తి చూపిస్తున్న మీడియాపై దాడులు విపరీతంగా పెరిగాయన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో మీడియా రంగాన్ని నిర్వీర్యం చేసే శక్తులు పనిచేస్తున్నాయన్నారు. గతంలో 23వేల అక్రిడిటేషన్‌లు ఉంటే ప్రస్తుతం 11 వేలు మాత్రమే ఇచ్చారన్నారు. తిరుమలలో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తీసుకు వస్తే అక్రమ కేసులు పెట్టారన్నారు. దేవాలయాల్లో, పాఠశాలపై వార్తలు రాస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, సోషల్ మీడియాలో ఫార్వర్డ్ చేశాడని సీనియర్ జర్నలిస్టుపై అక్రమ కేసులు పెట్టి అర్ధరాత్రి అరెస్టు చేశారని తెలిపారు. జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్ గతంలో ఉండేదని దానిని ఈ ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు.

జర్నలిస్టుల స్వేచ్చను అరించే జీవోలను రద్దు చేయిస్తాం: - బీటీ నాయుడు, ఎమ్మెల్సీ, టీడీపీ జిల్లా అధ్యక్షుడు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు పూర్తి అయింది. అయితే జర్నలిస్టు సంఘం ఆవిర్భవించి 67 సంవత్సరాలు అయింది ఈ సందర్భంగా సేవ్ జర్నలిస్టు కార్యక్రమం నిర్వహించడాన్ని సిగ్గుగా భావిస్తున్నానన్నారు. ఆర్టికల్ 19 (1ఎ) ప్రకారం భావ ప్రకటన హక్కు రాజ్యాంగం కల్పించిందన్నారు. వైఎస్ఆర్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక జీఓ కారణంగానే జర్నలిస్టులపై దాడులు పెరిగాయన్నారు. ప్రభుత్వం తప్పులు పత్రికలలో రాస్తే అక్రమ కేసులు పెట్టి దాడులు చేస్తున్నారని విమర్శించారు. కర్నూలు టీడీపీ ఇన్‌చార్జి టీజీ భరత్ కొన్ని మీడియాలు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ తప్పుడు ప్రచారం చేస్తుందన్నారు. ఉన్నది లేనట్లుగా రాస్తున్నారన్నారు. అధికార మధంతో ఇష్టానుసారంగా వ్యవహరించడం బాధాకరం అన్నారు. ఇలా కల్పితాలు రాయడం వల్ల ప్రజల్లో విశ్వాసం కోల్పోవడం ఖాయం అన్నారు. ఇలాంటి వారి వల్ల జర్నలిస్టుల అందరికీ చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందన్నారు.

అధిపత్య బావాజాలం పనిచేస్తుందని, వారిపై వ్యతిరేఖ వార్తలు రాస్తే సీఎం నుండి ఎమ్మెల్యే వరకు జీర్ణించుకోలేకున్నారన్నారని సీపీఎం కేంద్ర కమిటి సభ్యులు ఎంఏ గఫూర్ అన్నారు. జర్నలిస్టులపై దాడులు చేస్తే ఎంతటి వారైనా వారి వార్తలు బహిష్కరించాలన్నారు. జర్నలిస్టులకు వామపక్షపార్టీగా తాము ఎల్లప్పుడు అండగా ఉంటామన్నారు. అనంతరం సీపీఐ నగర కార్యదర్శి పీ రామకృష్ణారెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న, రాయలసీమ జేఏసీ నాయకులు శ్రీరాములు, టీడీపీ ఎస్సీ సెల్ నాయకులు జేమ్స్, బీసీ సంఘం నాయకులు సత్రం రామకృష్ణ, విద్యార్థిసంఘం నాయకులు వివి నాయుడు, రవికుమార్, సునిల్‌రెడ్డి, చంద్రప్ప, శెక్షావలి తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా ప్రదాన కార్యదర్శి కె.శ్రీనివాసులుగౌడ్, ఐజేయూ నాయకులు నాగరాజు, కొండప్ప, ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, ఉపాధ్యక్షులు రాజేష్‌గౌడ్, దస్తగిరి, కోశాధికారి అంజి, సతీష్, శివ, నాయకులు ఏబీఎన్ సుంకన్న, ఆర్ టీవీ స్టాఫ్ రిపోర్టర్ హుస్సేన్, హెచ్ఎంటీవీ హరికిషన్, ఏబీపీ స్టాఫ్ రిపోర్టర్ బాలు, సీవీఆర్ స్టాఫ్ రిపోర్టర్ అశోక్, మధు, ఉసేన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండోర్ స్టేడియం అవరణలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు -జిల్లా కలెక్టరు

**నంద్యాల విద్య, ఆగష్టు 17, ప్రభాతవార్త:** కొన్ని సంవత్సరాలుగా నంద్యాల పట్టణంలో డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు అనేక ఉద్యమాలు, దర్నాలు, రాస్తారోకోలు, దళిత సంఘాలు, ఎమ్మార్పీఎస్, మాలమహానాడు, ప్రజాసంఘాలు అధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తంచేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు నంద్యాల్లో పద్మావతీనగర్‌లో వున్న ఇండోర్‌స్టేడియం అవరణలోని స్థలంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుకు జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ స్థలాన్ని కేటాయించడం బదుగు, బలహీనవర్గాలకు సంతోషదాయకం, ఆనందదాయకమని హర్షం వ్యక్తం చేశారు. డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహ, మరియు భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు మేకల లింగస్వామి, ప్రధాన కార్యదర్శి సుబ్బయ్య, ట్రెజరర్ జాన్సన్, ఉపాధ్యక్షులు బాయికాటి బెనర్జీ గుర్రం లక్ష్మీ, కొమ్ముపాలెం చిరంజీవి, బెల్లం రాజ్‌కుమార్, సర్వయ్య, రాము తదితరులు జిల్లా కలెక్టరును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గత అధికారుల నిర్లక్ష్యంతో విగ్రహానికి స్థలం కేటాయించలేదన్నారు. స్థలసాధనకు డిఆర్వో పుల్లయ్య, ఆర్డీఓ శ్రీనివాసులు, డిఎస్పీ మహేశ్వర్‌రెడ్డికి కమిటీ ధన్యవాదాలు తెలిపారు. అలాగే అంబేద్కర్ భవన నిర్మాణానికి నూనెపల్లె మార్కెట్‌యార్డులో రెండు ఎకరాల స్థలాన్నికేటాయించాలని అలా కానీ పక్షంలో రెవిన్యూశాఖ అధ్వర్యంలో ఉన్నస్థలాన్ని కేటాయించాలని కలెక్టరును కోరారు. సమావేశంలో పలువురు పాల్గొన్నారు.

## "ప్రజలను మోసం చేసిన వైసీపీ - బీసీ ఇందిరమ్మ"



**ఎర్రగుడి(కొలిమిగుండ్ల), ఆగష్టు 17, ప్రభాతవార్త :** ఒక్క చాన్స్ పేరుతో అధికారం చేపట్టిన వైసీపీ ప్రభుత్వం అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధనరెడ్డి సతీమణి బీసీ ఇందిరమ్మ పెర్కొన్నారు. గురువారం కొలిమిగుండ్ల మండలంలోని ఎర్రగుడి గ్రామంలో 'భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమంలో బాగంగా మహాశక్తి ప్రచార కార్యక్రమాన్ని బీసీ ఇందిరమ్మ అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టిడిపి నాయకులు మూలే రామేశ్వరరెడ్డి, కోటపాడు శివరామిరెడ్డి, గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో బీసీ ఇందిరమ్మకు స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికీ తిరిగి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మీనీ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం లభిస్తుందని అన్నారు. ప్రచార కార్యక్రమానికి ప్రజల నుండి అపూర్వ స్పందన లభించినట్లు బీసీ ఇందిరమ్మ తెలిపారు. వైసీపీ పాలనలో రాష్ట్రం అప్పుల కుప్పగా మారి, తీవ్రంగా నష్టపోయిందని, తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తు బాగుపడుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల టిడిపి నాయకులు, పెద్ద ఎత్తున తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెదేపా బలపరచిన వార్డుసభ్యుల అభ్యర్థులను గెలిపించండి-కెఇ శ్యాంబాబు



**వెల్దుర్తి, ఆగస్టు17, ప్రభాతవార్త :** తెదేపా బలపరచిన వార్డుసభ్యుల అభ్యర్థులను గెలిపించాలని పత్తికొండ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు అనా ్నరు. మండలంలోని బొమ్మిరెడ్డిపల్లి, యల్.నగరం గ్రామపంచాయతీలోని పిక్కిలివానిపల్లి గ్రామాల్లో గురువారం ఆయన తెదేపా నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. బరిలో ఉన్న అభ్యర్థులతో కలిసి ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్యాంబాబు మాట్లాడుతూ వైకాపా ప్రభు త్వంలో ప్రజలు పన్నుల భారం, నిత్యావసరవస్తువుల అధిక ధరలతో ఇబ్బందు లు పడుతున్నారన్నారు. రాబోవు రోజుల్లో తెదేపాను బలపరచాలని ఆయన ప్రజ లను కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లానాయకులు సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, తెదేపా నాయకులు యల్.బండ విజయమోహన్‌రెడ్డి, పుల్లగుమ్మినాగేశ్వరరెడ్డి, జయరాముడు, వీరభద్రుడు, రామాంజనేయులు, లక్ష్మీరెడ్డి, చెర్లకొత్తూరు పుల్లయ్య, ఐజయ్య, బజారు, సుధాకర్‌గౌడ్, కలుగోట్ల రామక్రిష్ణ, రాఘవేంద్రగౌడ్, రాంబాబు, అభితేజగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులు స్కిల్ గ్రేడేషన్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 17, ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగులు స్కిల్ గ్రేడేషన్ శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని 24 నుండి 46వ వార్డు సచివాలయంలోని సచివాలయకార్యదర్శులకు నాల్గవ బ్యాచ్ 14-08-2023 నుంచి 17-08-2023 వరకు స్కిల్ అఫ్ గ్రేడేషన్ గురువారం పూర్తిచేయడం జరిగింది. వీరికి డిజిటల్ అడ్మిస్ట్రేషన్ అంశాలపై సర్వీస్‌రూల్స్ కండక్ట్ రూల్స్‌ల అంశాలపై విస్తృత శిక్షణ ఇవ్వడం జరిగింది. నాల్గవ బ్యాచ్ శిక్షణ పూర్తి అయిన సందర్భంగా నగర పాలక సంస్థ మేనేజర్ చిన్నరాముడు వారిని అభినందిస్తు శిక్షణ ధృవీకరణ పత్రాలను అందజేశారు. సచివాలయానికి వచ్చు ప్రతి వ్యక్తితో మర్యాదపూర్వకంగా నడచుకోవాల్సిందిగా వారి పనిని తక్షణవసరంగా చేయాల్సిందిగా తెలియజేశారు. ప్రభుత్వం వారు సచివాలయ వ్యవస్థ కిందిస్థాయి నుండి పై స్థాయి వరకు ఉన్నతంగా తీర్చిదిద్దుటకు అనేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ప్రతి సచివాలయ ఉదో ్యగి క్రమశిక్షణ పాటించాల్సిందిగా మేనేజరు చిన్నరాముడు తెలిపారు. ఈకార్యక్రమంలో రెవిన్యూ అఫీసర్ కెఎండి జావీద్, సీనియర్ అసిస్టెంటు రామకృష్ణ, రికార్డు అసిస్టెంటు నరేంద్ర, నవీన్‌తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డలో రూ.20 వేల విలువైన మోటార్ ఛోరీ

**ఆళ్లగడ్డ, ఆగష్టు 17, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణంలోని టిబి రోడ్డులో నివాసం ఉండే చంద్రశేఖర్ అనే వ్యక్తికి చెందిన నీటి కొళాయి మోటర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి చోరీ చేసినట్లు బాధితుడు చంద్రశేఖర్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇంటినిర్మాణ పనుల నిమిత్తం ఇటీవల మోటర్‌ను అమర్చగా అగంతకులు గత రాత్రి మోటర్‌ను ఎత్తికెళ్లినటు ్ల ఆయన పేర్కొన్నారు.